ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 26, జులై 2024 16 పేజీలు





## ఏసీబీకి పట్టుబడిన మరో ఖాకీ

- రూ.20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఎస్సై
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు
- ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలంటే డబ్బులు డిమాండ్ చేసిన సబ్ ఇన్‌స్పెక్టర్
- అనిశా అధికారులను ఆశ్రయించిన న్యాయవాది
- ఎస్సైపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు

2వ పేజీలో...

# ఆదివాసీలకు.. రిక్తహస్తం

## నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్

- సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు
- ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు
- ముగ్గురు మంత్రులున్నా కేటాయింపుల్లో వెనుకబాటే
- తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ 2,91,191కోట్లు



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**
రాష్ట్ర ఆర్థికమంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రధానంగా ఆదివాసీ, గిరిజనులు ఎక్కువగా ఉన్నభ భద్రాద్రిజిల్లాలోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులైన సీతారామ, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు అంతగా కేటాయింపులు జరగలేదన్న చర్చ జరుగుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ముగ్గురు మంత్రులున్న ఈ ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర బడ్జెట్ ఊరించి ఉసూరు మనిపించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా డిప్యూటీ సీఎంగా, రాష్ట్ర ఆర్థికమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు రూ.కోట్లలో ఇలా ఉన్నాయి. ప్రధాన రంగమైన వ్యవసాయం,అనుబంధ రంగాలకు కనీసం రూ.90వేల కోట్లు కేటాయింపులు జరగాల్సి ఉండగా 72,659 కోట్లు కేటాయించారు. హార్టి కల్చర్ 737, పశుసంవర్ధకశాఖ 19080, మహాలక్ష్మి ఉచిత రవాణా 723, గృహజ్యోతి 2418, ప్రజా పంపిణీ వ్యవస్థ 3836, పంచాయితీరాజ్

2వ పేజీలో...

# ఏజెన్సీలో పేలిన.. తూటా



- గుండాల..తాడ్వాయి మండల సరిహద్దులో ఎన్‌కౌంటర్
- మృతుడు మావోయిస్టు సభ్యుడు అశోక్‌గా గుర్తింపు

**గుండాల ప్రభాతవార్త:**
ప్రశాంతంగా ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో చాలా సవత్సరాల తర్వాత తూటా పేలింది. మావోయిస్టులకు పోలీ సులకు జరిగిన బీకర ఎదురుకాల్పుల్లో మావోయిస్టు దళసభ్యుడు మృతి చెందాడు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామరతోగు ములుగు జిల్లా తాడ్వాయి

2వ పేజీలో...



## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

**-జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద

2వ పేజీలో...



# ఆదివాసీలకు రిక్తహస్తం

(మొదటి పేజీ తరువాయి..)

29816, మహిళా శక్తిక్యాంటిన్ 50,ఎస్సీ,ఎస్టీ సంక్షేమం 17000, మైనారిటీ సంక్షేమం 3000, బిసి సంక్షేమం 9200, వైద్య ఆరోగ్యం 11468,విద్యుత్ 16410, అడవులు పర్యావరణం 1064, ఐటి 774, నీటి పారుదల 22301, విద్య 21292, హోంశాఖ 9564, నీటిపారుదలశాఖకి 22301 కోట్లు కేటాయించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మంజిల్లా, మహబూబాబాద్ జిల్లాలో 10లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే అవకాశం ఉంది. అలాంటి ప్రాజెక్టు 2007 నుండి నత్తనడకన సాగుతుంది. తెలంగాణ వచ్చినా సాకారం కాలేదు. మంత్రులు చెప్పేమాటలకు, బడ్జెట్ కేటాయింపులకు ఏ మాత్రం పొంతన లేదు. కనుక దీనిని సవరించి సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కనీసం 3వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఆ దిశగా ప్రభుత్వం కేటాయింపులు జరుపలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి....

**- ఉమ్మడి జిల్లాలో ఉసూరుమనిపించిన కేటాయింపులు -**

పది లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ.687కోటులన, రెండో ఫేజ్‌కు రూ.111కోట్లు కేటాయించారు. భక్తరామదాసు ప్రాజెక్టుకు రూ.50లక్షలు కంటి తుడుపు చర్యగా కేటాయించారన్న విమర్శలు వస్తున్నాయి. ఈ కేటాయింపులు చూసినట్లయితే 2030నాటికి కూడా సీతారామ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశాలు లేవు. ప్రాజెక్టుకు, నిర్వహణకు కలిపి 791కోట్లు మాత్రమే కేటాయించారని, దీనిలో నిర్వహణకే అధిక మొత్తం ఖర్చు చేయబడతాయి. ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగే అవకాశం ఉంది. ఈ లెక్కన సీతారామ ప్రాజెక్టు పూర్తికావడానికి ఇంకా చాలా కాలం నిరీక్షించాల్సి వస్తుందన్న ప్రచారం జరుగుతోంది. ఆదివాసీ ప్రాంతమైన దుమ్ముగూడునుంచి గోదావరి జలాలను మైదాన ప్రాంతానికి తరలించకపోతున్నారు. అదే సందర్భంలో ఆదివాసీలు,గిరిజనులు అధికభాగం ఉన్న భద్రాద్రి జిల్లాలోని పినపాక, ఇల్లందు, కొత్తగూడెం ప్రాంతాల్లో సాగునీటిని అందించేందుకు సీతారామ ప్రాజెక్టును ఏజెన్సీ ప్రాంత భూములు సస్యశామలమయ్యేందుకు డైవర్షన్ కాలువ నిర్మాణానికి ఏ మాత్రం సరిపోలేదు ఈ బడ్జెట్. దీంతో భద్రాద్రి, కొత్తగూడెం, ఇల్లందు ప్రాంతాలకు గోదావరి జలాలు ఎండమావిగానే కనిపిస్తున్నాయి.ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తూనే ఉన్నవేళ ఇలాంటి కేటాయింపులు వారి ఆందోళనకు మరింత ఊతమిచ్చేలా ఉందన్న చర్చ గిరిజన, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల్లో వ్యక్తం అవుతోంది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 60శాతం మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి సీతారామ ప్రాజెక్టుతో పాటు జిల్లాలోని అశ్వారావుపేటలోని పెదవాగు ప్రాజెక్టు, సత్తుపల్లిలోని లంకసాగర్ ప్రాజెక్టు, చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు,మిని రిజర్వాయర్‌గా శతాబ్దాల చరిత్ర కలిగిన వైరా రిజర్వాయర్, పాలేరు రిజర్వాయర్ల పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించేందుకు గాను నిధులు కేటాయించాల్సి ఉంది ఈ ముగ్గురు మంత్రులు. ముఖ్యంగా ఆర్థిక శాఖ మంత్రి డిప్యూటీ సీఎంగానూ భట్టి విక్రమార్క ఉన్న ఈ ఉమ్మడి జిల్లాలో ఆ స్థాయిలో కేటాయింపులు జరుపలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణలో 12.12లక్షల ఎకరాల్లో ఉద్యానపంటలసాగు ద్వారా 53.06లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని, రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు పథకం కింద ఆయిల్‌ఫామ్‌సాగు రైతులకు అవసరమైన సహాయం అందిస్తామని చెప్పినా ఉమ్మడి ఖమ్మంజిల్లా యావత్ తెలంగాణకు పామాయిల్‌సాగుకు కేంద్ర బిందువుగా ఉంటూ వస్తోంది. కానీ ఉమ్మడి జిల్లాలోని పామాయిల్ రైతులకు ప్రోత్సాహం ఏ మేరకు ఉంటుందోనన్న చర్చ జరుగుతోంది.మొత్తం 2024-25లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్‌ఫామ్ సాగు చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే 77,857 ఎకరాలకి రిజిస్ట్రేషన్ జరుగగా, 23,131 ఎకరాలకి అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందని, భట్టి విక్రమార్క ప్రకటించిన ఎక్కువ మొత్తం ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే ఉండటం విశేషం. హార్టికల్చర్‌కు ఈ బడ్జెట్‌లో 737కోట్ల రూపాయలు ప్రతిపాదించడం ఏమాత్రం సరిపోదన్న వాదన వినిపిస్తోంది.

**- వివిధ కేటాయింపుల్లోనూ అరకొరగా విదిల్చారు-**

గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో నీటి పారుదల,విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్ల కంటే బాగా కేటాయింపులు తగ్గించారన్న చర్చ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వ్యక్తం అవుతోంది. అలాగే విద్య, వైద్య రంగాలు సామాన్యుడికి అందకుండా పోయాయన్న విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా విద్య, వైద్యం రంగాల్లో కార్పొరేట్ దోపిడి పెరిగింది.అందరికి విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా కేటాయింపులు చేసి సామాన్యులకు అందుబాటులోకి తేవాల్సిన ప్రభుత్వం గతానికంటే భారీగా కేటాయింపులు తగ్గించి విమర్శలకు తావిచ్చారు. సంక్షేమం పేరుతో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ రంగాలకు కేటాయిస్తూనే ఆ నిధులు ఖర్చు చేయకుండా దారి మళ్లించకుండా కనీసం ఆయా నిధులను ఖర్చు చేస్తే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుంది. కేవలం కేటాయింపులకే పరిమితం కాకుండా నిధులు ఖర్చు చేస్తేనే సంక్షేమం పేదలకు అందుతుంది. వ్యవసాయ రంగానికి, రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే 80వే కోట్ల రూపాయలకు పైగా అవసరమవుతాయి.కానీ 75వేలకోట్లు మాత్రమే కేటాయించారు. ప్రభుత్వం ఇచ్చిన 6గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలి. అందుకుకనుగుణంగా బడ్జెట్‌లో సవరణలు చేసి, నిధులు కేటాయించాల్సి ఉండగా ఆ దిశగా కేటాయింపుల్లేవని ప్రజలు విమర్శిస్తున్నారు.

# ఏసీబీకి పట్టుబడిన మరో ఖాకీ

**పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:**

"లంచం... లంచం... లంచం... న్యాయం జరగాలంటే లంచం... అన్యాయాన్ని గెలిపించాలంటే లంచం... మనం తప్పు చేసినా దాన్ని ఒప్పుగా చూపించాలన్నా లంచం... మనమే హత్య చేసి.. అది ఆత్మరక్షణ కోసమే అని నిరూపించాలన్నా లంచమే.. దీన్ని బట్టి లంచం... అవినీతి రాజ్యమేలుతోందని చెప్పక తప్పదు. ఇవన్నీ మనం సినిమాల్లో ఎక్కువగా చూసే సీన్‌లు. కానీ ఇప్పుడు ప్రాక్టికల్‌గా మన ఖాకీలు చేసి చూపిస్తున్నారు. ఏ శాఖలో అయినా అవినీతి జరుగుతుందేమో కానీ పోలీస్‌శాఖలో అసలు లంచం అనే మాట ఉండదని చాలా వరకు ప్రజల్లో ఉన్న అభిప్రాయం. కానీ కొందరు అధికారుల నిర్వాకంతో మేమేమన్నా తక్కువ తిన్నామా.. అప్పనంగా వచ్చే డబ్బులు మాకేమైనా చేదా... అన్నట్లుగా మేం కూడా లంచం తీసుకుంటామని బాహాటంగానే డిమాండ్ చేసి మరీ లంచం తీసుకుంటున్నారు... ఇలా అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడుతున్నారు."

ప్రస్తుతం అనిశ అధికారులు పోలీస్‌శాఖపై దృష్టి సారించినట్లున్నారని పలువురు చెప్పుకుంటున్నారు. ఎందుకంటే తాజాగా గురువారం నాడు పాల్వంచ పట్టణ ఎస్సై బాణాల రాము లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన సంఘటనతో జిల్లా ప్రజలు అవాక్కయ్యారు. ఏంటి.. పోలీస్‌శాఖలో ఇంతలా అధికారులు లంచం తీసుకోవడం ఏంటి... కనపడే మూడు సింహాలు చట్టం, ధర్మం, న్యాయానికి ప్రతీరూపాలైతే కనపబడని నాలుగో సింహమేరా పోలీస్.. పోలీస్... పోలీస్.. అన్న డైలాన్‌కు పూర్తి విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు షాక్ అవుతున్నారు. ఏ శాఖలో అయినా లంచం తీసుకుంటారేమో కానీ పోలీసులు అలా చేయరు అని ప్రజల్లో మంచి గౌరవమే ఉండేది. కానీ ఇలాంటి అధికారుల తీరును చూసిన వారు అందరూ ఒకే తాను గుడ్డలు అన్నట్లుగా ఆరోపిస్తున్నారు.

**- ఏసీబీకి చిక్కిన పాల్వంచ పట్టణ ఎస్సై...**

పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న బాణాల రాము ఓ కేసు విషయంలో హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న పాల్వంచకు చెందిన లక్ష్మారెడ్డి నుంచి డబ్బుల్ డిమాండ్ చేశారు. పాల్వంచకు చెందిన శ్రావణి అనే మహిళ కొత్తగూడెంకు చెందిన బాలసాని గణేష్‌గౌడ్ అనే వ్యక్తికి అప్పుగా డబ్బులు ఇచ్చింది. ఆ అప్పును తీర్చకుండానే సదరు వ్యక్తి మృతి చెందడంతో తనకు డబ్బులు ఇవ్వాలని సదరు మహిళ గణేష్‌గౌడ్ కుటుంబ సభ్యులపై కొత్తగూడెం కోర్టులో కేసు వేసింది. వారికి చెందిన ఆస్తిపై కూడా కోర్టులో కేసు ఉండటంతో పాల్వంచ పట్టణానికి చెందిన చావా శ్రీనివాస్ అనే వ్యక్తి ఆ ల్యాండ్‌ను కొనుగోలు చేశారు. కోర్టులో కేసు నడుస్తుండగా ఆ భూమిని ఎందుకు కొనుగోలు చేశారని సదరు మహిళ న్యాయవాది లక్ష్మారెడ్డి ద్వారా సంప్రదించగా తానే ఆ డబ్బులు ఇచ్చేస్తానని మాటిచ్చాడు.

ఈ క్రమంలో సదరు వ్యక్తి చావా శ్రీనివాస్ తన అనచరులతో బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనిపై పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో 2024 మే 19న పట్టణ ఎస్సైకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

అదే విధంగా కొత్తగూడెం కోర్టులో ఈ నెల 3వ తేదీన ప్రైవేట్ కేసు దాఖలు చేయగా ఎట్టకేలకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయంలో చార్జిషీట్ దాఖలు చేయడానికి కోర్టుకు ఎఫ్ఐఆర్ కాపీ కావాలని సదరు న్యాయవాది లక్ష్మారెడ్డి పాల్వంచ పట్టణ ఎస్సై రామును సంప్రదించగా తనకు లంచం ఇవ్వాలని, ముందుగా రూ.20 వేలు ఇస్తే ఎఫ్ఐఆర్ కాపీని ఇస్తానని డిమాండ్ చేశారు. దీంతో న్యాయవాది హైదరాబాద్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ అధికారులు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ రమేష్‌కు సమాచారం అందించారు.

దీంతో ఏసీబీ అధికారుల పథకం ప్రకారం గురువారం సదరు ఎస్సై రాము ఇంటికి వెళ్లి న్యాయవాది డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టణ ఎస్సైపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవాహం క్రమేపీ పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ వద్ద గురువారం మధ్యాహ్నం 1.10 గంటలకు నీటి ప్రవాహరం 48 అడుగుల స్థాయికు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అదికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్‌రూం నెంబర్లకు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఏజెన్సీలో పేలిన తూటా..

(మొదటి పేజీ తరువాయి..)

మండలం బల్లేపల్లి సరిహద్దుల్లో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. మృతుడు భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన అశోక్(34) అలియాస్ విజేంధర్‌గా పోలీసులు గుర్తించారు. ఈ నెల 28వ తేదీ నుంచి మావోయిస్టు వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో గ్రేహౌండ్స్ బలగాలు మావోయిస్టుల కోసం ఏజెన్సీ అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ఈ క్రమంలోనే గురువారం భద్రాద్రి కొత్తగూడెం,ములుగు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన తాడ్వాయి మండలం వీరాపురం, నరసాపురం, బల్లేపల్లి గుండాల మండలం దామరతోగు సరిహద్దు ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులు తారస పడటంతో ఎదురుకాల్పులు జరిగిన నేపథ్యంలో మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసు వార్గలు పేర్కొంటున్నాయి. పోలీసులు, మావోయిస్టుల కదలిక నేపథ్యంలో ఏజెన్సీ ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజన ప్రజలు బిక్కుబిక్కు మంటూ భీతిల్లిపోతున్నారు.

**-గుండాల మండలంలో చాలా సంవత్సరాల తర్వాత..**

గుండాల మండలంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సింగన్న ఎన్‌కైంటర్ అనంతరం న్యూడెమోక్రసీ పార్టీకి చెందిన అజ్ఞాత దళకమాండర్ లింగన్న 2019 జులై 30న రోళ్లగడ్డ సమీపంలో పందిగుట్ట వద్ద మృతి చెందిన సంఘటన విధితమే. ఆ తర్వాత 2020 సెప్టెంబర్‌లో మావోయిస్టు దళసభ్యుడు శంకర్ అలియాస్ దేవేందర్ పోలీసు ఎన్‌కౌంటర్లో మృత్యువాత పడ్డాడు. గత నాలుగేళ్లుగా ఈ మండలంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌తో ఏజెన్సీ తూటా పేళుల్లకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ఉమ్మడి గుండాల మండలం విచ్ఛిన్నం కావడంతో అజ్ఞాతవీరులు ఒక్కరొక్కరుగా నేల రాలుతున్నారు.

**-బిక్కుబిక్కు మంటున్న ఏజెన్సీ ప్రజలు**

ఈ నెల 28వ తేదీ నుంచి అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో ఇప్పటికే పలు గ్రామాల్లో పోస్టర్లు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గుండాల ఏజెన్సీ ప్రాంతంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లో మావోయిస్టుల అనిచివేతకు పోలీసులు, గ్రేహౌండ్స్ బలగాలు విస్తృతంగా జల్లెడ పడుతున్నాయి. చత్తీస్‌ఘడ్‌లో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌ల నేపథ్యంలో మావోయిస్టులు తమ ఆవాసాల కోసం చత్తీస్‌ఘడ్‌ను వీడి గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్నారనే ఇంటిలిజెన్స్ సమాచారంతో పోలీసులు అప్రమత్తమవుతన్నారనే వార్తలు వినబడుతున్నాయి. మావోయిస్టుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వందల సంఖ్యలో అటవీ ప్రాంతాల్లో పోలీసులు అనువనువు గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గురువారం బీకర్ కాల్పుల్లో మావోయిస్ట సభ్యుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఎన్‌కౌంటర్ నేపథ్యంలో జర్నలిస్టులు సైతం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం కోస తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంకు సంబందించి గుండాల, కరకగూడెం, ఆళ్లపల్లి, తాడ్వాయి మండలాల జర్నలిస్టులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చించి.

# వానాకాలం వరినాట్లకు తుమ్మలచెరువు సాగునీరు విడుదల

**అశ్వాపురం,జులై25,ప్రభాతవార్త**

మండలంలో అతిపెద్ద సాగునీటివనరైన కాకతీయుల కాలంనాటి తుమ్మలచెరువు ఆయకట్టు కింద వానాకాలం వరినాట్లు ప్రారంభమైన నేపథ్యంలో ఆయకట్టు చివరిభూములకు నీరు అందేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల అనుమతితో గురువారం ఆయకట్టు రైతులు చెరువునుండి కుందారం చదలవాడ ఊరవాయ మూడు కాలువలకు సాగునీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువులో 17.5అడుగుల నీరు వుందని,ఆయకట్టు రైతులు నీటిని వృధా చేయకుండా ఆయకట్టు చివరి భూములకు చేరేలా జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆయకట్టు మాజీ చైర్మన్ తుక్కాని రాంరెడ్డి రైతులు ఆకిట రవీందర్‌రెడ్డి పినికేసి సుధాకర్‌రెడ్డి బద్దం వెంకటరెడ్డి ముద్దం సైదిరెడ్డి మారాసు సత్యనారాయణ లష్కర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రుణమాఫీ రైతులకు తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలి

**నేలకొండపల్లి, జూలై 25 (ప్రభాతవార్త):**
రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి కొత్త రుణాలను బ్యాంక్‌లు ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయలక్ష్మీ వెల్లడించారు. నేలకొండపల్లి లోని ఎస్‌బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఏపిజివిబి బ్యాంక్ బ్రాంచ్ ద్వారా రుణమాఫీ పొందిన స్థానిక రైతులతో గురువారం జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయలక్ష్మీ చర్చించారు. ఎవ్వరెవరికి ఎంత రుణమాఫీ అయిందని, రుణమాఫీ పొందటం ఆనందంగా ఉందా అని ఆమె రైతులను అడగటంతో రుణం మొత్తం అసలు వడ్డీ తీరినందకు తమకు ఎంతో సంతోషంగా ఉందని రైతులు హర్షం వ్యక్త ం చేసారు. తమకు రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం కు వారు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రస్తుతం రూ.లక్ష లోపు రుణం మాఫీ అయిందని, ఇంకా కొద్ది రోజులలో రూ.2లక్షల వరకు రుణమాఫీ అవుతుందని ఆమె చెప్పారు. 2018 డిసెంబర్ 12వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణం తీసుకున్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని ఆమె చెప్పారు. స్వల్పకాలిక రుణాలు మాఫీ జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం, క్రాప్ బుకింగ్ వెరిఫికేషన్‌లో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయలక్ష్మీ ఆరెగూడెం గ్రామం లోని రైతుల పొలాలను సందర్శించారు. పొలాలలో రైతులు తప్పని సరిగా కలుపు నివారణ చర్యలు చేపట్టాలని ఆమె చెప్పారు. యూరియా, పొటాష్ ఏవిధంగా వాడాలో ఆమె రైతులకు సూచించారు. సమగ్రంగా ఎరువులను రైతులు వినియోగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఈవోలు ఎం.దుర్గాభవాని, ఎం.రామకృష్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# స్థానిక లారీలకే బొగ్గు లోడింగ్ ఇవ్వాలి

### పీవోతో చర్చలు జరిపిన డా. మట్టా, లారీ యాజమన్యం

**సత్తుపల్లి, జూలై 25,(ప్రభాతవార్త):**
సత్తుపల్లి ప్రాంతంలో జేవీఆర్ కిష్టారం, ఓపెన్ కాస్టు గనులలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును స్థానికంగా ఉన్న లారీలకే లోడింగ్ పాయింట్ ఇవ్వాలని స్థానిక లారీ యజమానులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పై రెండు ఓసీల్లో ఉత్పత్తి అవుతున్న బొగ్గును ఆర్‌పిహెచ్ ద్వారా రవాణా చేస్తున్నారని,వారికి కాకుండా స్థానికులమైన మా లారీలకు బొగ్గు లోడింగ్ అవకాశం కల్పించాలని గతంలో ఆందోళన చేపట్టినప్పటికీ ఆనాడు యాజమాన్యం అంగీకరించి నేడు మాట తప్పిందని, ఈ రోజు ఆర్‌పిహెచ్ రుద్రంపూర్‌కు తరలించే లారీలను నిలుపుదల చేయడం జరిగిందని లారీ యజమానులు పేర్కొన్నారు. దీనికి స్పందించిన జేవీఆర్ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్ లారీ యజమానులు బివెల్ ప్రసాద్, రమేష్ రెడ్డి, ఐ.శ్రీనివాస్‌రావు, అజీద్ తదితరులతో రాష్ట్ర



కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్‌తో గురువారం పీవోతో చర్చలు జరపడం జరిగింది. పీవో ప్రహ్లాద్ స్థానిక లారీ యజమానుల యొక్క కోరిక మేరకు ప్రస్తుతం ఉత్పత్తవుతున్న జి. 13రకం బొగ్గు, జి. 8 రకం బొగ్గులను స్థానిక లారీలకు లోడింగ్ ఇచ్చే అవకాశం కల్పిస్తానని ఈ సందర్భంగా డా. మట్టా దయానంద్, లారీ యజమానులకు పీవో ప్రహ్లాద్ హామీ ఇచ్చారు.

**కొత్తగా 20 మంది సెక్యూరిటీ గార్డులు చేరిక** : సింగరేణి, జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో కొత్తగా 20 మంది సెక్యూరిటీ గార్డులను సింగరేణి సంస్థ చేర్చుకుంది. వీరందరూ విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకొని సింగరేణిలో ఉన్నతాధికారుల



మన్ననలు పొందాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ వారికి సూచించారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించాలనే ధ్యేయంతో 20 మంది నిరుద్యోగులైన యువకులకు సెక్యూరిటీ గార్డులుగా అవకాశాలను సింగరేణి సంస్థ కల్పించింది . గురువారం నూతనంగా జాయిన్ అయిన సెక్యూరిటీ గార్డులు సింగరేణి సంస్థలోని ఆస్తులను కాపాడుతూ సంస్థ అభివృద్ధికి కృషి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని డా. మట్టా దయానంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పీవో ప్రహ్లాద్, కిష్టారం మేనేజర్ బుడగం రామకృష్ణ, వెల్ఫేర్ అధికారి దేవదాస్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు

# పోలీసులు -మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు

### - ఒక మావోయిస్టు మృతి

**కొత్తగూడెం క్రైం, (ప్రభాతవార్త):**
భద్రాద్రి కొత్తగూడెం ఏరియా నిషేధిత మావోయిస్టు పార్టీ కమిటీకి చెందిన భద్రు, లచ్చన్నలతో పాటు దాదాపు 15 మంది నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఆయుధాలతో అక్రమంగా, అప్రజాస్వామికంగా చొరబడనదరు. దామరతోగు, గుండాల, కరకగూడెం, తాడ్వాయి అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వ్యాపారస్తులను, రైతులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ మావోయిస్టు పార్టీ కోసం చందాలు ఇవ్వాలని చెప్తూ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అటవీ ప్రాంతంలో సంయుక్తంగా పోలీసు బలగాలను, మావోయిస్టుల కార్యకలాపాలను నిరోధించడం



కోసం, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం కోసం కూంబింగ్ ఆపరేషన్ చేపట్టడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. గురువారం ఉదయం 10 గంటల సమయంలో దామరతోగు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీస్ బలగాలపై అకస్మాత్తుగా నిషేధిత మారణాయుధాలతో మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. పోలీస్ బలగాలు మావోయిస్టులను లొంగిపొమ్మని హెచ్చరించి నప్పటికీ లెక్క చేయకుండా పోలీసు వారిని చంపాలనే ఉద్దేశంతోనే చుట్టుముట్టి ఇంకా కాలునపలు అధికం చేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో మావోయిస్టులను నివారించడానికి తిరిగి వారిపై పోలీసులు ఎదురుకాలునపులు జరపడం జరిగింది. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. అనంతరం కాలునపలు జరిగిన ప్రాంతాన్ని సోదా చేయగా ఆలీవ్ గ్రీన్ దుస్తులు ధరించిన 25 సంవత్సరాల యువకుడు మృతదేహం, 303, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, విప్లవ సాహిత్యం వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

----------

### పర్యావరణ అనుమతులు చట్టాలపై అవగాహన సదస్సు

**రుద్రంపూర్, జూలై 25 - (ప్రభాతవార్త):**
సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పర్యావరణ అనుమతులు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జీఎం ఎన్విరాన్‌మెంట్ జేవీఎల్ గణపతి ముఖ్య అతిథిగా పాల్గొని గనులు, ఉపరితల ఓసీలకు సంబంధించిన అనుమతులు, చట్టాల గురించి అవగాహన సదస్సులో క్లుప్తంగా వివరించారు. జూలై 31న పదవీ విరమణ పొందుతున్న జీఎం ఎన్విరాన్‌మెంట్ జేవీఎల్ గణపతిని సన్మానించారు. జీఎం శాలెంరాజు సత్కరించారు. జీఎం ఎన్విరాన్‌మెంట్ కంపెనీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ హనుమంతరావు, డీజీఎం యోహాన్, డీజీఎం శివశేషరావు, అధికారులు పాలడుగు శ్రీనివాస్, తోట సత్యనారాయణ, ఐటీ మేనేజర్ శేషశ్రీ, డీవైపీఎం శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మొక్కలు నాటిన కడియాల



**కారేపల్లి, జూలై 25, (ప్రభాతవార్త) :**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా గురువారం మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీ కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుదాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా తనకు శాలువాలు, బొకేలు, కేక్ కటింగ్‌లు ఏమీ వద్దని మండలంలో ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ఒక్కొక్కరు కనీసం 10మొక్కలు నాటాలని ఎమ్మెల్యే ఆదేశించారన్నారు. అదే విధంగా మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మొక్కలు నాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, కిసాన్ కేత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారి అప్పారావు, సొసైటీ డైరెక్టర్ బానోత్ హీరాలాల్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, ఎస్సీ సెల్ మండల అద్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ) గుగులోత్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

### మండల పాత కమిటీనే అమలులో ఉంటుంది....



**కారేపల్లి, జూలై 25, (ప్రభాతవార్త) :**
సింగరేణి మండల భారతీయ జనతా పార్టీ పాత కమిటీని అమలులో ఉంటుందని, నూతనంగా ఏర్పాటు చేసిన నియమకాలను మండల కమిటీ ఆమోదించడం లేదని సింగరేణి మండల సీనియర్ నాయకులు తురక నారాయణ గురువారం పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ... జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు దనసరి శ్రీను నిర్ణయానికి అనుగుణంగా గురువారం సింగరేణి మండల కార్యవర్గ సమావేశాన్ని సింగరేణి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా పార్టీని బలోపేతం దిశగా పనిచేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. మండల కార్యవర్గం, సీనియర్ నాయకులు ఆమోదం లేకుండానే ఇటీవల ఏకపక్ష నిర్ణయాలతో పదవులు నియమకం ప్రచారం జరుగుతందని, అటువంటిదేమీ లేదని, పాత కమిటీని యధావిధిగా కొనసాగుతుందన్నారు. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరి ఆమోదంతో త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, నాయకులు, యువమోర్చా, ఎస్సీ మహిళా, గిరిజన మోర్చా రైతు మోర్చా అధ్యక్షులు వినోద్, విజయ, జిత్త నాయక్, వడ్డే తిరుపతిరావు, కల్తీ పాండు, సోమందుల రాములు, ఈసం భాస్కర్, తురక కోటేశ్వరరావు, పోతు వీరబాబు, తాళ్ళూరు సారయ్య, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## భవిష్యత్తుకు భరోసా ఇచ్చిన మదర్‌థెరిస్సా ట్రస్ట్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



నిలువ నీడ లేని నిరుపేద విద్యార్థి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడానికి మదర్‌థెరిస్సా ట్రస్ట్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. వివరాలలోకి వెళితే .. భద్రాచలం పట్టణం కేంద్రంలోని గొల్లబజార్ వీధిలో నివాసం ఉంటున్న ముదిగొండ జశ్వంత్ ఇటీవల వెలువడ్డ టీజీఈఏపీసీఈటీ 2024 ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో సీటును దక్కించుకున్న జశ్వంత్‌కు పేదరిక కష్టాలు వెంటాడాయి. కుటుంబసభ్యులు సైతం ఆర్థికంగా చితికిపోయి కుటుంబపోషణ గడవడం కష్టంగా మారిన తరుణంలో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంజనీరింగ్ చదువుల కోసం దాతల సహకారంతో రూ.17వేల ఆర్థిక సహాకారం ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మధుప్రసాద్ మాట్లాడుతూ .. విద్యాభ్యాసంలో పేదరికం అడ్డు రావద్దనే భవనతో ఆపన్నహస్తం అందివ్వడానికి దాతలు ముందుకు వచ్చి చేయూత ఇవ్వడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు భద్రాచలం సీతారామ ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు శివశంకర్‌నాయుడు, అప్సర లాడ్జ నిర్వహకుడు చందు, చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ వి.బాలరాజు, జిలకర్ర నాగరాజు, కోమటిరెడ్డి చైతన్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఎస్సీ 59 ఉపకులాల ఏబీసీడీ వర్గీకరణ కోరుతూ ఢిల్లీలో ఆగష్టు 9న మాదిగల మహాధర్నా కార్యక్రమం కరపత్రంను తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనుకుంట్ల నిర్మల విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. బీజేపీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఏబీసీడీలుగా విభజిస్తామని హామీ ఇచ్చిందని, కేంద్ర ప్రభుత్వానికి మాదిగలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షడు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో ఆగష్టు 9న ఛలో ఢిల్లీ మాదిగల మహాధర్నా కార్యక్రమం జంతర్‌మంతర్ వద్ద చేపడుతున్నట్లు, కావున అదిక సంఖ్యలో మాదిగలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. చింతా నాగముత్యం, వలదాసు వెంకటనరసమ్మ, నాగవెల్లి భాగ్యలక్ష్మి, రాగా వెంకట్, తిప్పనపల్లి ఆనంద్, గురజాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రైతుల అబివృద్ధి ప్రక్రియ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలోని కొమ్ము నగరిపేట గ్రామంలో ఐటీసీ ఎమ్మెస్కే వారి ఆర్థిక సహకారంతో మైరాడ సంస్థ నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగారైతులకు లబ్ధి చేకూరే ప్రక్రియ గురువారం చేపట్టారు. మడకం స్వప్న అనే రైతు తన మూడు ఎకరాల పొలంలో వరి సాగును డ్రమ్ సీడ్ ద్వారా సాగు చేసుకుంటుండగా, దీంతో సుమారు రూ.5వేల నుంచి రూ.7వేల వరకు అదనపు ఆదాయం వస్తుందని, అలాగే నీటి ఎద్దడి ఉన్న కూడా అదిగమించే విదంగా ఉంటుందని, కూలీల కొరత నుంచి కూడా రైతులకు ఉపశమనం ఉంటుందని మైరాడ అధికారి బీ.మురళీకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మైరాడ సంస్థ ప్రాజెక్టు కో.ఆర్డినేటర్ అజయ్, ఐటీసీ ఎమ్మెస్కే అధికారిని గీత, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది మధు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## అనారోగ్యంతో ఐటిడిఏ పరిపాలనాధికారి మృతి

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటిడిఏ భద్రాచలం కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న పెందూర్ భీమ్‌రావు అనారోగ్య సమస్యలతో గురువారం మరణించారు. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో వైద్యసేవలు పొందుతున్నాడని, గురువారం మధ్యాహ్నం హైద్రాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. పరిపాలన అదికారి భీమ్‌రావు మరణ వార్త తెలియడంతో ఐటిడిఏ కార్యాలయంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. యూనిట్ అధికారులు, సిబ్బంది శోకసంద్రంలో మునిగిపోయి వారి కుటుంబసభ్యులకు చరవాణి ద్వారా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం

### -పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పరార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆశ్రమ పాఠశాల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. అందుకు వివరాల ప్రకారం .. దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన బాలుర వసతి గృహంలో ఆరవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గురువారం తెల్లవారుజామున ఆశ్రమ పాఠశాల నుంచి తప్పించుకుని ములకపాడు గ్రామం వైపు వెళ్తుండగా గ్రామస్తులు వారిని ఎక్కడి నుంచి వస్తున్నారని ప్రశ్నించగా .. వారి వద్ద నుంచి తప్పించుకుని విద్యార్థులు పరుగులు తీసారు. తెల్లారకముందే విద్యార్థులు పాఠశాల నుంచి బయటకు వెళ్ళిపోవడం ఆశ్రమ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వార్డెన్‌కు విషయం తెలిసి ఏటీడీవో నర్సింహారావుకు సమాచారం అందించారు. దీంతో చర్ల మండలం పూసుగుప్ప గ్రామానికి చెందిన ఆ విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ ద్వారా సంప్రదించారు. విద్యార్థులు ముగ్గురు తమ ఇండ్లకు చేరుకున్నారని తెలపడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం విద్యార్థులను తీసుకుని వచ్చి పాఠశాలలో అప్పగిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు తెలిపినట్లు తెలిసింది.

## ఆశాకార్యకర్త కుటుంబానికి పరామర్శించిన బీఆర్ఎస్ బృందం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని బండారుగూడెం గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కుంజా కృష్ణవేణి ఇటీవల అనారోగ్యం తో మృతిచెందింది. ఆ కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, పలువురు నాయకులు పరామర్శించి కృష్ణవేణికు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కృష్ణవేణి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఎంపీపీ రేసులక్ష్మి, బొల్లి వెంకటరావు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాస్, కుంజా నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో మెరిసిన మరో బ్రిలియంట్ ఆణిముత్యం

సారపాక, ప్రభాతవార్త :



సారపాకలో గల బ్రిలియంట్ జూనియర్ కళాశాల నందు నిమ్మల బిందు ఎంపీపీ విభాగంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇటీవల కాలంలో ఎంసెట్ విడుదల చేసిన ఇంజనీరింగ్ సీట్ల అలట్‌మెంట్‌లో ఇంజనీరింగ్ విద్యలో అత్యంత ప్రఖ్యాతిగాంచిన యూనివర్సిటీ జేఎన్‌టీయూ హైద్రాబాద్‌లో కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీటు సాధించి అందరిని అబ్బురపరిచింది. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ విద్యార్థిని బిందును అభినందించారు. అనంతరం పలువురు ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ .. ఇలాంటి మారుమూల ప్రాంతం అయిన ఏజెన్సీ ప్రాంతంలో మాకే తెలియని ఎన్నోపోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేస్తూ మా విద్యార్థులను జేఎన్‌టీయూ, నవోదయ, సైనిక్, ఏకలవ్య వంటి ప్రముఖ విద్యాసంస్థలకు పంపిస్తున్న బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వాడవాడలా నిర్వహించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగష్టు 9వ తేదీన వాడవాడలా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక గురువారం పిలుపునిచ్చింది. లక్ష్మీనగరం గ్రామంలో కోరం బొర్రయ్య అధ్యక్షతన జరిగిన ఐక్య వేదిక సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ... ఆదివాసీ గ్రామాల్లోని ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసీ దినోత్సవ వేడుకల కరపత్రాన్ని విడుదల చేశారు. దుమ్ముగూడెం మండల కేంద్రంలో ఆగష్టు 9న నిర్వహించే ర్యాలీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసీ ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, తెల్లం హరికృష్ణ, కనితి రాముడు, కామేశ్వరరావు, సోంది మల్లుదొర, గజేంద్ర, వెంకటేష్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయం

### -బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో దళితులకు ప్రయోజనం చేసేలా ఎటువంటి ప్రస్తావన లేకపోవడం బాధాకరమని, బడ్జెట్‌లో దళితులకు అన్యాయం జరిగిందని, దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళిత బంధు ప్రస్తావన లేకపోవడం ప్రభుత్వం దళితులను మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. తెలంగాణలో అత్యంత పేదరికంలో మగ్గుతున్న దళితులకు ఆర్థికంగా చేయూతను ఇచ్చే విధంగా వారి బతుకుదెరువులో మార్పు వచ్చే విధంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బందు పథకం ప్రవేశపెట్టి దళితులను ఆదుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే తప్ప చేతల్లో చూపించడం లేదని, అధికారంలోకి వచ్చిన తరువాత దళితులను మోసం చేసిందని, దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా దళితులను ప్రభుత్వం ఆదుకునే విధంగా దళితబంధు పథకం అమలు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం దళిత బంధు రూ.12లక్షలు దళితులకు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలకు కుచ్చుటోపి

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్

*కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:*



ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలకు కుచ్చుటోపి పెట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. రాష్ట్ర ఆదాయానికి కేటాయింపులకు ఖర్చులకు పొంతనే లేదని, బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. భట్టి మాటలన్నీ నీటిమీద వాగ్దానాలు అన్ని శూన్య హస్తాలేనని, బాహుబలి సినిమా రేంజ్‌లో ఒక సినిమా చూపించారని విమర్శించారు. వ్యవసాయ రంగంలో 33 వరి పంటలకు బోనస్ ఇస్తామని అన్నారు. మరి ఆ 33 పంటల్లో దొడ్డు వడ్లు ఉన్నాయా లేవా అని ప్రశ్నించారు. ఇప్పుడున్న సన్నానికి బోనస్ అంటూ భోగస్ మాటలు ఎలక్షన్ల ముందు అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రైతులకు భరోసా ఏది... రైతు భీమా ఏదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ రాష్ట్రం గురించి ప్రస్తావనే రాలేదంటూ ప్రజల మధ్యలో చిచ్చుపెట్టే కాంగ్రెస్ నాయకుల్లారా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి బడ్జెట్‌లో చేర్చకుండా ప్రజల చెవులలో పువ్వులు పెడదామని చూస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

# గ్రామాల్లో పారిశుధ్యపనులు చేయించాలి



*లక్ష్మీదేవిపల్లి, జూలై 25 - ప్రభాతవార్త:*

ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, వైద్య సేవలు అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ అన్నారు. ఈ మేరకు లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోను కలిసి వినతి పత్రాన్ని అందించారు. మండలంలోని 31 పంచాయతీలు, 71 గ్రామాలు ఉన్నాయని, పూర్తిగా గిరిజన గ్రామాలు సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో స్పెషల్ అధికారులను నియమించారని, అప్పటి నుంచి పంచాయతీలకు నిధులు రాక కార్యదర్శులకు చాలీచాలనీ జీతంతో పనులు చేయలేక అవస్తలు పడుతున్నారని, గ్రామాల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని, వెంటనే పనులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కవిత, సుధాకర్‌లు పాల్గొన్నారు.

# పాపకొల్లులో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు



*జూలూరుపాడు, జూలై 25 - ప్రభాతవార్త:*

మండలంలోని పాపకొల్లు గ్రామంలో గురువారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో మొక్కలు నాటారు. చాకలి ఐలమ్మ విగ్రహం వదనద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, పాపిన్ని వెంకయ్య, షేక్ సుభాని, తాళ్లూరి అచ్చయ్య, తాళ్లూరి వీరయ్య, బదావత్ లక్ష్మణ్, లేగల నరసింహారావు, ధరావత్ రవీంద్రబాబు, పాపిని రమేష్, రావుట్ల నరేష్ చారీ, రామస్వామి, లక్ష్మీనారాయణ, బదావత్ సామ్య, యువజన నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 25 వ రోజు పాషా దీక్ష

*ఆళ్ళపల్లి జులై 25 ప్రభాతవార్త:*



మండల పరిదిలో జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాషా ఓల్డ్ పించన్ స్కీం టీచర్‌ఎమ్మెల్సీ ఎలక్షన్ ఎస్‌జీటీలకు ఓటు హక్కుకోసం 108 రోజుల పలహార దీక్ష చేపట్టడంతో గురవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జలై 1 నుండి ప్రారంభమైన దీక్ష 25 రోజులు విజయవంతంగా పూర్తి చేసుకోని 26 వ తారీఖునుండి అఘస్టు 19 వరకు చేసేదీక్ష 2వ దశలోకి చేరుతుందని వారన్నారు.మొదట 25 రోజుల దీక్షలో ఉదయం టిపిన్ మధ్యాహ్నాం భోజనం సాయంత్రం పలహారంతో ముగిచిందని 26 వ తారీఖు నుండి చేసే దీక్షకు ఉదయం ఫలహారం మధ్యాహ్నాం భోజనం సాయంత్రం ఫలహారంతో ముగిస్తుందని వారన్నారు. ఈ దీక్షకు అన్ని వర్గాలు వారు మద్దతు తెలిపారని ఇంకా 83 రోజులు దీక్ష చేసేది ఉందని దయచేసి అధికారులు ప్రజాప్రతినిధులు నా దీక్ష పూర్తి వరకు మద్దతుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పరిగణంలోకి తీసుకోని ప్రభుత్వం దృష్టికి వెళ్ళెవిదంగా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని వారన్నారు.

# విద్యార్థులకు మెరుగైన పారిశ్రామిక శిక్షణను ఇవ్వాలి: కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై25 - ప్రభాతవార్త:*

విద్యార్థులకు మెరుగైన పారిశ్రామిక శిక్షణను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. రామవరంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. సాంకేతిక శిక్షకులు విద్యార్థులకు మెంటార్లుగా వ్యవహరించాలని సూచించారు. కొత్తగూడెంలోని ప్రభుత్వ ఐటీఐ టాటా టెక్నాలజీ సంస్థతో భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. ప్రహారిపైనే ఇనుప ముళ్లతీగతో రక్షణను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు పుస్తకాల కొరత లేకుండా చూడాలని సూచించారు.

# ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి



*జూలూరుపాడు, జూలై 25 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు సహకార సంఘం పరిధిలోని రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని గురువారం స్థానిక కార్యాలయానికి వచ్చిన డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు సహకార సంఘ చైర్మన్ చీమలపాటి బిక్షం వినతి పత్రానఇర్న అందించారు. సంఘ పరిధిలోని మొత్తం 3964 మందికి గాను 773 మందికి రుణమాపి వచ్చిందని, 3191 మందికి రుణమాఫీ రావాల్సి ఉందన్నారు. భూమి ఉండి మాన్యువల్ పహనీపై రుణాలు పొందిన 862 మంది రైతులు ఉన్నారని, అందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,లకావత్ హేమ్లా, చాపలమడుగు రాంమూర్తి, మేనేజర్ మానస తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గోదావరి వరద హెచ్చరిక జారీ

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై25 - ప్రభాతవార్త:*

ఎగువ ప్రాంతాల్లో కురుస్తోన్న వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి వరద నీటిమట్టం పెరుగుతుండటంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1.10గంటలకు భద్రాచలం వద్ద నీటిప్రవాహం 48అడుగుల స్థాయికి చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక అమలు చేస్తున్నామన్నారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ప్రజలు జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తులకు ఆహ్వానం

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై25 - ప్రభాతవార్త:*



ప్రజలు సృజనాత్మకత ఆలోచనలను పంచుకునే వేదికగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో వాక్ ఫర్ ఇన్నోవేషన్ అనే థీమ్‌తో నూతన ఆవిష్కరణల వివరాలను అభ్యర్థులు ఆగస్టు 3లోగా అందజేయాలన్నారు. ఉత్తమ ఆవిష్కరణలను స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. గ్రామీణ విద్యార్థులు, వ్యవసాయ, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలతో పాటు అన్ని రంగాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చున్నారు. ఆవిష్కరణకు సంబంధించి 6వాక్యాలు, 2నిమిషాల వీడియోను, 4 ఆవిష్కరణ ఫోటోలతో పాటు అభ్యర్థి పేరు, ఫోన్ నంబరు, వృత్తి, చిరునామా తదితర వివరాలను 9100 678 543 మొబైల్ నంబర్‌కు వాట్సాప్ చేయాలన్నారు.

# రైతాంగానికి అందుబాటులో ఎరువులు



*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై25 - ప్రభాతవార్త:*

జిల్లాలో వానకాలం పంటల సాగు విస్తీర్ణానికి అవసరమైన ఎరువులు విత్తనాలు రైతాంగానికి అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 5.74లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మిరప, మొక్కజోన్న తదితర పంటల సాగుకు 1.01లక్షల టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేశామన్నారు. ఇప్పటి వరకు 36,5వేల టన్నుల ఎరువులను రైతులు కొనుగోలు చేశారని, ప్రవేటు డీలర్ల వద్ద 22,969, సొసైటీలో 1305, ఆగ్రోరైతు సేవాకేంద్రాలు 372, మార్క్‌ఫెడ్ 17,532 టన్నులు మొత్తం 42,179 టన్నుల ఎరువులు లభ్యతలో ఉన్నాయన్నారు. త్వరలో మరొక 21,500టన్నులు ఎరువులు అందుబాటులోకి వస్తాయన్నారు. మండలాల్లోని వ్యవసాయ అధికారుల నుంచి అవసరమైన సమాచారం, సలహాలు, సూచనలను పంటల వారిగా రైతులు పొందవచ్చని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# నేడు మండల కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్

*జూలూరుపాడు, జూలై 25 - ప్రభాతవార్త:*

జూలూరుపాడు పంచాయతీకార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహిసునతన్నట్లు సీపీఐ మండల సమితి ఒక ప్రకటనలో పేర్కొంది. కామ్రేడ్ చంద్ర రామయ్య 17వ వర్ధంతి సందర్భంగా మలక్‌పేట యశోద ఆస్పత్రి సహకారంతో గుండె, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్ విభాగాల డాక్టర్లచే పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు.

టూడీ ఎకో స్కానింగ్, ఈసీజీ, బీపీ, షుగర్ టెస్టులు ఉచితంగా చేయడం జరుగుతుందని, స్మార్ట్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో కంటి పరీక్షలు ఉంటాయని చెప్పారు. ఉచితంగా మందులు అందజేస్తారని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా వృక్షారోపన్ అభియాన్ 2024



రుద్రంపూర్, జూలై 25 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలోని 900ఆర్ఎల్ వెస్ట్ సైడ్ డంప్ ఏరియాలో కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కోల్, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సీఎండీ బలరాం దిశానిర్దేశంతో వృక్షారోపన్ 2024 కార్యక్రమాన్ని గురువారం ఏరియా జీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ (పా) ఎన్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్‌రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. బొగ్గు వెలికితీత పర్యావరణానికి విరుద్ధమైనందున దాని వల్ల జరిగే వాతావరణ మార్పులను అరికట్టేందుకు, వాతావరణ సమతుల్యతలో భాగంగా సింగరేని సంస్థ ప్రతీ ఏడాది మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. సంస్థ సీఎండీ స్వయంగా 16 వేల మొక్కలు నాటారని, ఆయనను అందరూ స్ఫూర్తిగా తీసుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో కిష్టాగౌడ్, ఫారెస్టు డివిజన్ ఆఫీసర్ కోటేశ్వరరావు, జీఎం ఎన్విరాన్‌మెంట్ జీవీఎన్ గణపతి, ఏజీఎం ఉమ, అధికారులు హనా సుమలత, శివకేశవరావు, ఎం.శ్రీరమేష్, తోట సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, హరినారాయణ, శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దొండపాటిని సన్మానించిన మండె

కొత్తగూడెం టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ఖమ్మం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తొలిసారిగా కొత్తగూడెం బీసీసీబీ బ్రాంచ్‌ను సందర్శించారు. రుణమాఫీ పథకానికి సంబంధించిన వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా తొలిసారిగా కొత్తగూడానికి వచ్చిన డీసీసీబీ చైర్మన్‌ను కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కొత్తగూడెం సొసైటీలో రుణం తీసుకున్న ప్రతీ రైతుకు రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శాంతిరాగమయి, సూపర్‌వైజర్ విక్రంబాబు ఉన్నారు.

## ప్రజా సంక్షేమ ప్రజారంజకం: కొత్వాల

పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2024-24 వార్షిక బడ్జెట్ ప్రజా సంక్షేమంగా, ప్రరజారంజకంగా ఉందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం కొత్వాల మాట్లాడుతూ... ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.73 వేల కోట్లతో అధిక ప్రాధానయత ఇచ్చారని, గ్రామీణాభివద్ధికి సుమారు రూ.30 వేల కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.9 వేల కోట్లు, షెడ్యూల్ సంక్షేమానికి రూ.33 వేల కోట్లు, మైనార్టీ సంక్షేమానికి రూ.3 వేల కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.17 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. మహిళా శక్తి పథకం నూతనంగా ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలోని 63 లక్షల మంది మహిళలను పారిశ్రామికంగా, వ్యాపారపరంగా అభివృద్ధి చెందేట్లు బడ్జెట్‌లో రూపకల్పన చేశారన్నారు.

## పంటరుణమాఫీపై జిల్లా వ్యవసాయ అధికారి ఆరా



పాల్వంచ టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:

జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు పాల్వంచ మండలం శ్రీనివాసనగర్, పేట చెరువు గ్రామాలను సందర్శించారు. గ్రామంలో పంట రుణమాఫి పథకం వర్తించిన రైతులు కందిమళ్ల వెంకటరెడ్డితో మాట్లాడారు. అదే విధంగా శ్రీనివాసనగర్‌కాలనీలోని పలువురు రైతులను కలిశారు. పేటచెరువు గ్రామంలోని శ్రీనివాసరావు, జరబని సీతారాంబాబు, కుంట ముక్కల చక్రకధర్‌రావు, కారం నారాయణలతో మాట్లాడి రుణమాఫీ గురించి తెలుసుకున్నారు. అనంతరం డీసీసీబీ బ్యాంకును సందర్శించారు. బ్యాంకు పరిధిలో 436 మందికి రుణమాఫీ జరిగిందని, మేనేజర్ తెలిపారు. ఆయన వెంట ఏడీఏ లాల్‌చంద్, ఏవో శంభోశంకర్, ఏఈవో విజయభాను ఉన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం




పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:

విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం సమస్యల సాధన కోసం కృషి చేయడమే యూనియన్ లక్షనయం అని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 రాష్ట్ర అధ్యక్షుడు కేవీ రామారావు అన్నారు. స్థానిక ఏ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో 12వ వార్షికోతనసవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత ప్లాంట్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. జీవోనంబర్ 6ను రద్దు చేస్తూ జెన్కోలో కారుణ్య నియామకాలను తిరిగి పునరుద్ధరించడంలో కీలకపాత్ర తమ యూనియన్‌నే పోషించిందని గుర్తు చేశారు. యూనియన్ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారీ, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, నాగభూషణం, ఎర్రగడ్డ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సొసైటీ ద్వారా 436 మంది రైతులకు రూ.1.26 కోట్ల రుణమాఫీ

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, జూలై 25 - ప్రభాతవార్త:

రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాల పంపిణీకి గడువును ఆగస్టు 5వ తేదీ వరకు ఉందని, సొసైటీ ద్వారా 436 మంది రైతులకు రూ.1.26 కోట్ల రుణమాఫీ జరిగిందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీ ద్వారా 1832 మంది రైతులకు రూ.5.35 కోట్ల రుణమాఫీ సిఫార్సు చేశామని, దానిలో లక్ష రూపాయల లోపు రైతులకు రూ.1.26 కోట్ల మాఫీ పాస్‌బుక్ ఉందని, రుణమాఫీ రాని రైతులు సొసైటీ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి సంబంధిత పత్రాలను సమర్పించాలని అన్నారు. రుణమాఫీని పొందని రైతులు తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డులు సొసైటీ కార్యాలయంలో ఇవ్వాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఏవో శంభోశంకర్, డీసీసీబీ బ్యాంకు మేనేజర్ స్వప్న, సూపర్‌వైజర్ సురేష్, బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణరావు, జరబన సీతారాంబాబు, చౌగాని పాపారావులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ జన్మదిన వేడుకలు

జూలూరుపాడు, జూలై 25 - ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్‌పై పాడిన పాటల సీడీని జిల్లా కాంగ్రెస్ సీఇనయర్ నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్‌లు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నుంచి అల్లాడి నరసింహారావు, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, పోతురాజు నాగరాజు, చారి, చౌదం నరసింహారావు, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



ములకలపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం మండలంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. మండలంలోని గట్టుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సున్నం రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ములకలపల్లి సీనియర్ జర్నలిస్టు శేషగిరిరావు ఇటీవల గాల్ బ్లాడర్‌కు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకోగా ఆయను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సుందరయ్యనగర్‌లో మాజీ వైస్ ఎంపిపి గోలి వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. అదే విధంగా వేపలగడ్డలో ఏసుపాక వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట జెడ్పీటిసి సున్నం నాగమణి, పార్టీ మండల అధ్యక్షులు మోరంపూడి అప్పారావు, పుల్లారాజు, సత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ కుటుంబానికి సహాయం



ములకలపల్లి, జూలై 25, ప్రభాతవార్త:

ఆటో డ్రైవర్ కుటుంబానికి అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సహాయం చేశారు. జగన్నాధపురంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కనకం నాని ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో మరణించారు. కాగా వారి కుటుంబానికి కొంత సహాయం చేయాలనే ఆలోచనతో అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో కాలనీ వాసుల సహాయంతో రూ.10వేల ఆర్థిక సహాయంను మృతుడి భార్య బేబి షామిలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కనకం రవి, కనకం శ్రీను, కౌలూరి ప్రసాద్, కనకం రాము, తాండ్ర సమ్మయ్య, రాములు, బండ్ల సుధాకర్, గద్దల కృష్ణ, సాయి, హరీష్ పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్‌కు మెరుగైన వైద్యం అందించాలి

కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:

విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుడు దుర్గాప్రసాద్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. పట్టణంలోని ఏసీబీ నగరులో విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ విద్యుత్ ప్రమాదం సంభవించి గాయాలపాలయ్యాడు. మునిసపల్ అధికారులు, వైద్యశాఖ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమని, జరిగిన సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మార్కెట్‌లో మండుతున్న 'టమాట'

**-దిగుబడులు తగ్గడంతో విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలు- మార్కెట్‌వైపు వెళ్ళాలంటే బెంబేలెత్తుతున్న ప్రజలు**

*నిత్యావసర వస్తువుల ధరలు అందనంత దూరంలో ఉన్నాయి..సామాన్యుడు కడుపునిండా తినేందుకు ఏదో ఓకూరను వండుకుందామనుకుంటే విఫణిలో మండుతున్న ధరలతో ఆశలు చంపుకోవాల్సిన స్థితి.. తీవ్రవర్షాలతో పంటనష్టంతో పాటు తగ్గిన దిగుబడితో సామాన్యుడికి అందుబాటులో ఉండే టమాట ధర 120రూ.లకు చేరడం ఇతర కూరగాయలు కూడా రూ.50కి చేరడంతో ప్రజలు కూరగాయలమార్కెట్‌కు వెళ్ళాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. కాలం కలిసోస్తుందని ఆశించి కూరగాయలను పండించేందుకు ముందుకు వచ్చిన రైతులకు గిట్టుబాటు ధర రాక ఒక వైపు ఇబ్బందులు పడుతుంటే మరో వైపు మార్కెట్ మాయాజాలం ప్రజలను ఇబ్బందులను పెడుతున్నది.*

**మధిర, జూలై25ప్రభాతవార్త**

ఏంకొనేటట్లలేదు..ఏంతినేటట్ల లేదు...అన్నట్లు మార్కెట్లో నిత్యావసరవస్తువుల ధరలతో పాటు కూరగాయల ధరలు కూడా సామాన్యుడికి భారంగా మారాయి. ఆర్ధికపరిస్థితులతో సతమతమవుతున్న పేద,మద్య వర్గాలకు చెందిన ప్రజలు రోజువారిగా కొనుగోలు చేసుకునేందుకు గాను మార్కెట్‌కు వచ్చేందుకు కూడా అయిష్టతను చూపుతున్నారంటే మార్కెట్‌లో ధరల పరిస్థితి ఏమేరకు భారంగా మారిందో గుర్తించవచ్చు. ఆంధ్రప్రాంతంలో నుండి దిగుమతి అయ్యే కూరగాయలకు సంబందించి ప్రస్తుతం కురుస్తున్న తుఫానుప్రభావిత వర్షాల నేపథ్యంలో చేతికొచ్చిన పంటలు నష్టపోవడంతో మదనపల్లె కేంద్రంగా తెలుగురాష్ట్రాలకు దిగుమతి అయ్యే టమాట పంట ఊహించని రికార్డు స్థాయి ధరకు చేరడంతో ప్రజలు మార్కెట్‌కు వెళ్ళి తొలిగా కొనే టమాట అంటేనే ధరభారంతో దాని వైపు చూడని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు వంకాయ,బెండకాయ,దొండకాయ,దోసకాయలు, కాకరకాయలు కిలో రూ40 నుండి.60కి చేరగా,చిక్కుడుమాత్రం టమాటాతో పోటీపడుతోంది. ఘాటును ప్రదర్శించాల్సిన మిర్చి కూడా ఇదే ధరలో ఉంది. ఆకుకూరలు కూడా పరిమాణం తగ్గి పదిరూపాయలకు ఇచ్చే 4,5 కట్టలు ఇప్పుడు 20రూ. చేరాయి. సాధారణంగా పేదమద్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ఇతర మిగిలిన కూరగాయలు కూడా 50రూ.లకు చేరువగా



ఉండడంతో రైతుబజారు లో కూడా సామాన్యుడు కూరగాయలు కొనుగోలుకు సుముఖంగా లేని పరిస్థితి. సాధారణంగా శీతాకాలంలో కూరగాయలు దిగుబడులు వచ్చి ధరలు సాధారణస్థాయిలో ఉండే పరిస్థితికి భిన్నంగా ఆకాశాన్ని అందేలా పెరిగిపోవడం గమనార్హం. కాగా ప్రధానంగా వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్న డివిజన్ పరిధిలో కూరగాయలసాగు పలుగ్రామాలలో కొనసాగుతుంది. ఈక్రమంలో కొద్దిపాటి రేట్ల తారతమ్యంతో కూరగాయలు ప్రజలు అందుబాటులో ఉండేవి. ప్రజలకు అందుబాటు ధరలో రైతునుండి నేరుగా వినియోగదారులకు అందేందుకు ఏర్పాటుచేసిన రైతుబజార్లలోనే ధరలు పైపైకి పోతుండడంతో ప్రజలు మార్కెట్లలో ధరలను అదుపులోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్

## -'భట్టి'కి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్

**మధిర,జూలై25ప్రభాతవార్త**



రాష్ట్రప్రభుత్వం ఆర్ధికశాఖ మంత్రి మల్లుభట్టివిక్రమార్క గురువారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేదిగా ఉన్నదని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని, రైతుసంక్షేమానికి బడ్జెట్‌లో అత్యధిక ప్రాధాన్యత నివ్వడం దేశచరిత్రలోనే ఏరాష్ట్రం ఇప్పటివరకు చేయలేదన్నారు. అలాగే నిరుద్యోగులకు, ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించడం ద్వారా ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన డిక్లరేషన్‌లు, ఆరుగ్యారెంటీలను నెరవేర్చేదిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అన్నివర్గాల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్న విషయాన్ని ప్రజలు మరోమారు ఈబడ్జెట్‌ద్వారా గుర్తించారని, బడ్జెట్ రూపకల్పన చేసి ప్రవేశపెట్టిన మధిర శాసనసభ్యుడు,డిప్యూటీసిఎం మల్లుభట్టి విక్రమార్కకు అన్నివర్గాల ప్రజల తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు కిశోర్ పేర్కొన్నారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు దారాబాలరాజు,నిడమానూరువంశీ,జహంగీర్,జింకలకోటేశ్వరరావు,చక్రి,తుమ్మలమురళి తదితరులున్నారు.

# మధిరలో బిఎస్ఎన్ఎల్ వైఫైసేవలు: డిజిఎం శ్రీనివాసరావు

**మధిర,జూలై25ప్రభాతవార్త**

ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ మధిరలో ఇంటర్నెట్,వైఫై సేవలను ప్రారంభించినట్లు డిజిఎం శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని సంస్థ కార్యాలయం వద్ద సిబ్బందితో కలిసి సంస్థ బలోపేతం దిశగా చేపడుతున్న ద్విగుణీకృత వేగవంత చర్యలను, వినియోగదారులకు నాణ్యమైన సేవలను తక్కువ టారీఫ్‌లతో అందించేందుకు జరుగుతున్న కృషిని ఆయన వివరించారు. ప్రభుత్వరంగ సంస్థగా ఒకప్పుడు విస్తృతమైన టెలికాం సేవలను



అందించిన బిఎస్ఎన్ఎల్ తిరిగి గ్రామీణప్రాంత ప్రజలకు కూడా మెరుగైన టెలికాం,ఇంటర్నెట్,వైఫై సేవలను అందించేందుకు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 436సెల్‌టవర్లను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామీణప్రాంతాలలో కనెక్షన్‌ను తీసుకున్న వారికి రూ.3వేల విలువకలిగిన మోడెంను ఉచితంగా అందించడం జరుగుతుందని, అలాగే 399తో ప్రారంభమయ్యే వైర్లెస్ ఇంటర్‌నెట్ కనెక్షన్‌తీసుకున్న వారికి హైస్పీడ్ మెబైల్‌నెట్‌తో పాటు250 టివి ఛానెల్స్‌ను ల్యాండ్‌లైన్ ఫోన్‌ను అందిస్తున్నట్లు డిజిఎం తెలిపారు. ఈకార్యక్రమంలో ఎజిఎం కె.రామ్‌కుమార్,సబ్‌డివిజనల్ ఇంజనీర్ జి.ప్రసాదరావు,మధిర జెటివో శ్రీకాంత్,ధనేకుల అన్వేష్,ఆదిత్య,కిరణ్‌లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి వాహనం ధృవీకరణ పత్రాలు ఉండాలి

**మధిర,జూలై25ప్రభాతవార్త**

మధిర పట్టణంలో ఉన్న ప్రతి పాత ద్విచక్రవాహన షోరూంలలో విక్రయించే వాహనాలకు సంబంధించి అన్ని ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య ఆదేశించారు. గురువారం పట్టణంలోని షోరూంలలో వాహనాల విక్రయాలు, కొనుగోలు ప్రక్రియలను నిర్వహిస్తున్న కార్యకలాపాలపై ఆమె సిబ్బందితో కలిసి తనిఖీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో చోరికి గురవుతున్న ద్విచక్రవాహనాలు పాత షోరూంలలో విక్రయాలు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలను నిర్వహించామన్నారు. దుకాణదారులు తప్పనిసరిగా ప్రతివాహనానికి చెందిన ధృవీకరణపత్రాలు, క్రయ,విక్రయవివరాలు రికార్డులను అందుబాటులో ఉంచాలని సూచించామన్నారు. మరోసారి తనిఖీలను నిర్వహించిన క్రమంలో డాక్యూమెంట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు అవసరమైన చర్యలు చేపడతామన్నారు., త



టౌన్ లిమిట్స్‌లో డ్రంక్అండ్‌డ్రైవ్ : మధిర పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలను, డ్రంక్అండ్‌డ్రైవ్‌ను పకడ్బందిగా కొనసాగించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ప్రధాన కూడళ్ళలో సిబ్బందితో ఈకార్యక్రమాలతో పాటు వాహన చట్టం మేరకు ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారించామన్నారు.





**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

# బదిలీపై వెలుతున్న వైద్య సిబ్బందికి ఘన సన్మానం



**ఎర్రుపాలెం, జూలై 25, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జమలాపురం గ్రామంలోని పల్లె దవాఖానాలో ఏఎన్ఎంగా పనిచేస్తూ బదిలీపై వెలుతున్న రత్నమాలను, సూపర్‌వైజర్ పద్మావతిని వైద్య సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా బనిగండ్లపాడు పీహెచ్‌సీలో పీహెచ్ఎన్‌గా పనిచేస్తూ బదిలీపై వెలుతున్న రాణిని బనిగండ్లపాడు వైద్య సిబ్బంది సన్మానించారు. అనంతరం వారు చేసిన వైద్య రసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బనిగండ్లపాడు వైద్యులు డా॥ సాకేత్‌రెడ్డి, మాటూరుపేట వైద్యాధికారి డా॥ వీరబాబు, దెందుకూరు వైద్యాధికారి పృద్వీరాజ్, సిహెచ్‌వో కాంతమ్మ, సూపర్‌వైజర్ కె వెంకటేశ్వరరావు, జమలాపురం పల్లెదవఖానా వైద్యులు కుమారి, సాయిరెడ్డి, అశోక్, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్, జమలాపురం గ్రామ కార్యదర్శి సురేష్‌బాబు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకులు ముత్యం మృతి

**బోనకల్, జులై 25, ప్రభాతవార్త**



మండలంలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ కార్యకర్త బుంగ ముత్యం (85) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయనకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతదేహంపై సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు పార్టీ పతాకాన్ని కప్పి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు పారా సుబ్బయ్య, శాఖ కార్యదర్శి బెజవాడ నరేష్, బుంగా నరసింహా, బుంగ భూసి తదితరులు ఉన్నారు.

# మహిళాశక్తి కార్యక్రమాలను బలోపేతం చేయండి



**మధిర,జూలై25ప్రభాతవార్త**

ప్రాజెక్టు పరిధిలో మహిళాశక్తి కార్యక్రమాలను బలోపేతం చేసేదిశగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు డిఆర్‌డివో నూరుద్దీన్ కోరారు. గురువారం మహిళాసమాఖ్య కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటుచేయనున్న ఇందిరామహిళాడైరీ ప్రాజెక్టుపై చర్చించిన ఆయన మహిళాసంఘాల సభ్యులతో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మండల పరిధిలోని పాల ఉత్పత్తిదారుల సమావేశాలు నిర్వహించి ఇందిరాడైరీలో సభ్యులుగా ఉన్నవారితో అవగాహనకార్యక్రమాలను ఏర్పాటుచేయాలన్నారు. అలాగే స్వయం సహాయకసంఘాల మహిళలకు కొత్తవ్యాపారాలలో మెళుకువలు నేర్పించాలని ప్రతిగ్రామంలో విధిగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఎడి(ఏహెచ్) పండరీబాబు,డిపిఎంశ్రీనివాస్,ఎపిఎం లక్ష్మణరావు,మహిళాసమాఖ్య సభ్యులు,సిసిలు,వివోఎలు పాల్గొన్నారు.

# ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు

**సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు**

**సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి**



**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్ల కంటే బాగా కేటాయింపులు తగ్గించారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గురువారం అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారన్నారు. ఈ కేటాయింపులు చూసినట్లయితే 2030 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశాలు లేవన్నారు. ప్రాజెక్టుకు, నిర్వహణకు కలిపి 791కోట్లు మాత్రమేనని కేటాయించారని, దీనిలో నిర్వహణకే అధిక మొత్తం ఖర్చు చేయబడతాయని, ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగే అవకాశంఉందన్నారు. అలాగే విద్య, వైద్య రంగాలు సామాన్యుడికి అందకుండా పోయాయన్నారు. ఈ రంగాల్లో కార్పొరేట్ దోపిడి పెరిగిందని, అందరికీ విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా కేటాయింపులు చేసి సామాన్యులకు అందుబాటులో తేవాల్సిన ప్రభుత్వం గతానికంటే భారీగా కేటాయింపులు తగ్గించారన్నారు. విద్య, వైద్యం అందరికీ అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సంక్షేమ రంగానికి కేటాయింపులు గతం కంటే పెరిగాయన్నారు. ఈ పద్దు కింద కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చుచేయాలన్నారు. సాధారణంగా సంక్షేమం పేరుతో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ రంగాలకు కేటాయిస్తునే ఆ నిధులు ఖర్చు చేయకుండా దారిమళ్లించే పద్ధతి గతం నుండి అమలు జరుగుతుందన్నారు. అలా కాకుండా పూర్తిగా ఖర్చు చేయాలి. వ్యవసాయ రంగానికి రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే 80వేల కోట్లు రూపాయలకు పైగా అవసరమవుతాయన్నారు. కానీ 72వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వీటిని పూర్తిగా ఖర్చుచేసినా సరిపోవన్నారు. పైగా పూర్తిగా ఖర్చు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని అందుకనుగుణంగా బడ్జెట్‌లో సవరణలు చేసి నిధులు కేటాయించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా మహబూబాబాద్ జిల్లాలో 9లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టు 2007 నుండి నత్తనడకన సాగుతుందన్నారు. తెలంగాణ వచ్చిన సాకారం కాలేదని. మంత్రులు చెప్పేమాటలకు బడ్జెట్ కేటాయింపులకు ఏ మాత్రం పొంతన లేదన్నారు. కనుక దీనిని సవరించి సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కనీసం 3వేల కోట్లు కేటాయించాలని కోరారు.



## కలెక్టరేట్‌లో పల్లె చిత్రాలు

**ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:** ఖమ్మం కలెక్టరేట్‌లో కొత్త కళ సంతరించుకునే విధంగా ఆవరణలోని గోడలపై పల్లె వాతావరణం ప్రతిబింబించేలా చిత్రాలు వేయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నిర్ణయింతో కళాకారులు పనిలో నిమగ్నమైనారు. కళాకారులు వేస్తున్న చిత్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.

## న్యూహరిత ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతి ప్రదానం

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:**




న్యూహరిత ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో గురువారం మెకానిక్ మీటింగ్ జరిగింది. మెకానిక్ పిల్లలకు టెన్త్ క్లాస్‌లో 90పై జిపిఎ వచ్చిన పిల్లలకు నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్‌ఐ మోటర్స్‌లో జోనల్ మేనేజర్ మధు, మేనేజర్ కార్తిక్ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ సి.సంతోష్‌రెడ్డి, మేనేజర్ సిహెచ్ రమేష్ పాల్గొనటం జరిగింది.



## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- మేయర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:** నగరంలో 49వ డివిజన, వెంకటేశ్వరనగర్, 9వ డివిజన్ రోటరినగర్ ప్రాంతాల్లో విషజ్వరాల బారిన పడిన బాధితుల ఇండ్లకు వెళ్లి ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు గురువారం పరిశీలించడం జరిగింది. సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ అన్నారు. సాయంత్రం వేళల్లో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, నీటి నిల్వలు ఉన్న చోట ఆయిల్‌బాల్స్‌ను వేయాలని సూచించారు. అనంతరం ఒకటోవ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులపై జరిగిన గ్యాంగ్ వర్క్ పనులను పరిశీలించారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇప్పించాలని, నీరు నిల్వకుండా కచ్చా కాలువలు కొట్టాలని సూచించారు. సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఎస్పై షేక్‌బాబు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించండి -సీపీఐ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని శివారు కాలనీలో కనీస మౌళిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని సీపీఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్ అన్నారు. గురువారం సీపీఐ ప్రతినిధి బృందంతో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ .. కాలనీలలో డ్రైనేజీలు, విద్యుత్ స్థంబాలు లేవని, అపరిశుభ్రత వాతావరణం తాండవిస్తోందని ఏకరు పెట్టారు. సమస్యల పరిష్కారం కొరకు కాలనీ వాసుల సంతకాలు సేకరించి, వినతిపత్రం తయారు చేసి సంబంధిత అధికారులకు విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కంభంమెట్టు శ్రీనివాస్, కవితకు సతీష్, కొక్కిరేణి అశోక్‌కుమార్, రవి, శంకర్, భాస్కరరావు, విజయ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు



**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న బడ్జెట్లో సాధించింది సున్నా**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆరోపణ**

**ఖమ్మం, జులై25, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు ఉండి కూడా బడ్జెట్లో నిధులు సాధించలేకపోయారని బిజెపి ఖమ్మంజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలోని జెడ్పి సర్కిల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్య నారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి ప్రజలు పట్టం కడితే, ముగ్గురు మంత్రులుగా ఖమ్మం జిల్లా నుండి అవకాశం ఉన్నప్పటికి బడ్జెట్లో ఖమ్మం జిల్లాకు నిధులు కేటాయించకపోవడం దారుణమని వెంటనే ముగ్గురు మంత్రులు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో ప్రభుత్వ హాస్పిటల్ నుండి ప్రతిరోజు 500 నుండి 1000 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నప్పటికి వారికి సరైన వసతులు లేక పాత భవనాలలోనే డాక్టర్లు వైద్య సేవలు అందిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతూ ఒక వైపు డాక్టర్లు మరొకవైపు రోగులు ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఉందని అదే విధంగా మెడికల్ కాలేజ్ సాంక్షన్ అయినప్పటికి దాని భవన నిర్మాణ కోసం నిధులు కేటాయించకపోవడం దారుణమైన విషయమని, అదే విధంగా ఖమ్మం జిల్లాలో ఖమ్మం నుండి సత్తుపల్లి వరకు రహదారులన్నీ అధ్వానంగా తయా రయ్యాయని అదే విధంగా ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరకు రహదారులన్నీ అధ్వానంగా తయారయ్యాయని ఈ బడ్జెట్‌లో ఖమ్మం జిల్లాలో రహదారులకు నిధులు కేటాయిం చకపోవడం పూర్తిగా రేవంత్‌రెడ్డి యొక్క ప్రభుత్వ వైఫల్యం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, ఉపాధ్యక్షులు మందా సరస్వతి, బోయినపల్లి చంద్ర శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రతినిధులు, మారుతి వీరభద్ర ప్రసాద్, వెంకట్ నారాయణ యాదవ్, ఖమ్మం ఒకటో పట్టణ అధ్యక్షులు పిల్లల మర్రి వెంకట్, టూటౌన్ ప్రెసిడెంట్ తాజ్ నూతభద్రం, త్రిటౌన్ ప్రెసిడెంట్ కొనతం లక్ష్మీనారాయణగుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ప్రధాన కార్యదర్శి డి.కొండశ్యామ్, నాయకులు బోయినపల్లి సురేష్, వల్లాల రమేష్, నాగమణి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల అభివృద్ధికి బాటలు వేసిన బడ్జెట్

**డీలాపడిన ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించే పద్దు**

**మన ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకం**

**జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ఆర్థిక ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారాజ్యంగా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ అన్నారు.తెలంగాణ ఏర్పడ్డ నాటికి గత దశాబ్దకాలం పరిపాలించిన ప్రభుత్వం 6లక్షల 71వేల కోట్ల అప్పులు చేసి అప్పుల కూపంలో నెట్టినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం చక్కటి ఆర్థిక క్రమశిక్షణతో భట్టి విక్రమార్క తెలంగాణ పూర్తిస్థాయి బడ్జెట్ 2లక్షల91వేల159 కోట్లతో ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ ప్రజలను మెప్పించేదిగా ఉందన్నారు. దేశానికి వెన్నుముక వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తూ అన్నదాతలకు ఆలంబనగా నిలిచిందన్నారు. బడ్జెట్ నూటికి నూరుశాతం రైతు పక్షపాత బడ్జెట్ అని అదే విధంగా అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరుతూ అన్ని వర్గాల ప్రజలకు మహిళామణులకు, వివిధ రంగాలకు సమన్యాయం పాటించి, జనరంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్కకు అందరికి ధన్యవాదాలు తెలిపారు.

# ఇన్స్పైర్ మానక్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



**ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:** పాఠశాల స్థాయి విద్యార్థులలో వైజ్ఞానిక సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంచడం, విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు పెంపొందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇన్స్పైర్ మానక్ అవార్డులను అందజేస్తుందని విద్యార్థుల ఆలోచనలకు ఇది ఒక వేదికగా వుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఇన్స్పైర్ మానక్‌కు సంబంధించిన ప్రచారగోడ పత్రులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాల ప్రాథమికొన్నత ఉన్నత పాఠశాలలో చదివే 6-10వ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లు పంపించి, విద్యార్థులను రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణిత సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం 2024-25 సంవత్సరానికి గాను ఇన్స్పైర్ మానక్ అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యార్థులు తమ సృజనాత్మకమైన ప్రాజెక్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికిగాను ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ ఖచ్చితంగా ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ఆలోచన ఆధారంగా వాటిలో ఐదు అత్యున్నతమైన ప్రాజెక్టు ఆలోచనలు ఎంపిక చేసి సెప్టెంబర్ 15వ తేది వరకు విద్యార్థుల ప్రాజెక్ట్ వివరాలను వెబ్‌సైట్‌లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ పాఠశాల లాగిన్ ద్వారా గడువు తేదిలోపు నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థి ప్రదర్శనలో తమ ప్రాజెక్టు తయారీకిగాను పదివేల రూపాయలు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా జాతీయ స్థాయికి ఎంపిక అయినట్ల యితే 20వేల రూపాయల వరకు ప్రాజెక్టును మెరుగుపర్చుటకు కేంద్రశాస్త్ర, సాంకేతిక శాఖ నిధులను కేటాయిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇన్స్పైర్ మనాక్ అవార్డ్ ఆన్‌లైన్ నమోదు చేసే విషయంలో సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్‌ను 9440354528 చరవాణి ద్వారా సంప్రదించవచ్చుని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జి ల్లా సైన్స్ అధికారి జగదీశ్వర్, ఇన్స్పైర్ మనాక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## అడిషనల్ పిఆర్‌ఓ వల్లోజు శ్రీనివాస్ బదిలీ

**ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:** ఖమ్మం డిపిఆర్‌ఓ కార్యాలయంలో సుదీర్ఘకాలం పాటు పనిచేసిన అడిషనల్ పిఆర్‌ఓ వల్లోజు శ్రీనివాస్ ఎట్టకేలకు గురువారం బదిలీ అయ్యారు. హన్మకొండ డిపిఆర్‌ఓ కార్యాలయంలో ఆయన అదనపు పిఆర్‌ఓగా బాధ్యతలు చేపట్టారు.

## రేపు కొత్త నేరచట్టాలపై అవగాహన సదస్సు

**ఖమ్మం లీగల్, జులై 25, ప్రభాతవార్త:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో శనివారం కొత్త నేర చట్టాలుపై అవగాహన సదస్సు కొత్తగూడెంలోని ఐఎంఏహాల్ బిల్డింగ్‌లో శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు వక్తలుగా వరంగల్ కోర్టు సీనియర్ న్యాయవాదులు గంటా విద్యాసాగర్ రెడ్డి, కెవికె గుప్తాలు, ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్, ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్‌రావు, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనార్దన్, ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పోట్ల మాధవరావులు పాల్గొంటారని సీనియర్ న్యాయవాది భద్రాద్రి కొత్తగూడెం ఐఎఎల్ అధ్యక్షుడు సుంకరబోయిన సత్యనారాయణ, కార్యదర్శి బాగం మాధవరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో కొత్త నేరచట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సంహిత, భారతీయ సాక్ష్యా అధినీయం చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ అవగాహన సదస్సుకు న్యాయవాద మిత్రులందరూ ఈ అవగాహన సదస్సు జయప్రదం చేయాలని నిర్వహకులు ఒక ప్రకటనలో కోరారు.

# ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్‌కు శ్రీకారం

### కలెక్టరేట్‌లో వైద్యశిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్

### వైద్య శిబిరానికి విశేష స్పందన





**ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:** జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది. ఇట్టి ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించడంతో పాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్యశిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని, వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరి తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్యశిబిరంల అధికారులు, ఉద్యోగులకు సిబిపి పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్తకణాల సంఖ్య, తెల్ల రక్తకణాల వివరాలను ఆర్‌బిఎస్ ద్వారా మధుమేహంస్థాయి, ఎల్ఎఫ్‌టి ద్వారా కాలేయ పనితీరు, ఆర్ఎఫ్‌టి పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్‌లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి మధుమేహం, బీపి పరీక్షలు, 85మందికి ఈసిజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ తాము ఆరోగ్యవంతంగా ఉండేలా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరోసారి జిల్లా ఆసుపత్రిలో పనిచేసే ఫిజిషియన్‌తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్‌తోపాటు, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్‌డివో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నారని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డా.బి.మాలతి, డిసిహెచ్‌ఎస్ డా.రాజశేఖర్‌గౌడ్‌లు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్యశిబిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి, ఫిజిషియన్లు, గైనకాలజిస్టులు, వివిధ విభాగాల స్పెషలిస్టులు, వైద్యాధికారులు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో ఉన్న భవనాలను తొలగించాలి

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:**



వర్షాకాలంలో తుఫాను సమయంలో పురాతనమైన భవనాలు కూలే ప్రమాదం ఉన్నందున శిధిలావస్థలోని పురాతనమైన భవనాలను గుర్తించి, ఆస్తినష్టం, ప్రాణనష్టం, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భవనాలను కూల్చే కార్యక్రమాన్ని గురువారం ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చేపట్టినారు. నగరంలోని 100 సంవత్సరాల పాత హెడ్‌పోస్ట్ ఆఫీస్ భవనంను కూల్చివేయడం జరిగింది. గత సంవత్సరంలో రెండు సార్లు ఇచ్చిన నోటీసుకు స్పందన లేనందున ఈ రోజు మున్సిపల్ కమీషనర్ గారి ఆదేశాలతో కూల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ గ్రంథాలయం చైర్మన్, అష్రీఫ్, ఏసిపి వసుందర, టిపిఎస్‌లు ఐటికాల భాస్కర్, నరేష్, సంతోష్, పమ్మీ, వెంకటేశ్వర్లు, పోలీస్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 58వ డివిజన్‌లో వన మహోత్సవం

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం-75లో భాగంగా గురువారం ఉదయం 53 డివిజన్ గట్టయ్య సెంటర్‌లోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ ముందు అపార్ట్‌మెంట్ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అతిథిగా పాల్గొని గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను విరివిగా పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. మానవాళి కావాల్సిన ఆక్సిజన్ మొక్కల నుండే లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వీలైనన్ని



మొక్కలను నాటి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడవెండి వేణుగోపాల్, సత్యనారాయణ, నన్నెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# చెట్లతో ఎన్నో రకాల మేలు

**మణుగూరు ఏరియా వనమహోత్సవంలో**

**జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*

సకల జీవకోటి మనుగడ హరిత వికాసంతో ముడిపడి ఉందని చెట్లతో ఎన్నో రకాల మేలు జరుగుతుందని సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఓసీ వద్ద నిర్వహించిన వృక్ష రోహన్





అభియాన్(వీఏ-2024) వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పచ్చని అడవులతో వర్షాలు కురుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలునాటి పెంచాలన్నారు. ఇప్పటి వరకు మణుగూరు ఏరియా 22వేల మొక్కలు నాటినట్లు 5,500 మొక్కలు పంచినట్లు తెలిపారు. వనమహోత్సం నిరంతర ప్రక్రియలో భాగమని అన్నారు. మణుగూరు ఓపెన్ కాస్ట్ వద్ద ఎంతో ఉత్సాహంగా వెయ్యి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏరియా అధికారులు డి.శ్యాం సుందర్, డి.వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, శ్రీనివాసచారి, కె.వెంకట్రావ్, ఎస్.రమేష్, శ్రీనివాసమూర్తి, డాక్టర్ శేషగిరిరావు, అనురాధ, రాజేశ్వర్‌రావు, బాస్కర్‌రావు, అవినాష్, జె.శ్రీనివాసరావు, ప్రవీన్, సురేష్, కళ్యాణ్, కృష్ణమూర్తి, ఏరియా గుర్తింప ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు, సాయిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి నందు ఒకే రోజు 12 కాన్పులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు మండల పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, ఎంపీటీసీ సభ్యులు గుడిపూడి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.అనిల్, గైనకాలజిస్ట్ డాక్టర్ భవానీలతోపాటు స్టాఫ్ నర్సులు, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్‌లు తినిపించుకుని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలమూరి రాజు, గాండ్ల సురేష్, త్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీవీ కాలనీలో ఎస్‌బీఐ ఏటీఎం సేవలు పునరుద్ధరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా పీవీ కాలనీ నందు ఎస్‌బీఐ ఏటీఎం సేవలు పునరుద్ధరించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం బ్రాంచి మేనేజర్ వసంత్‌రాయ్‌కు వినతి పత్రం అందజేశారు. టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, మస్తాన్, నాగేశ్వరరావు, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు సమస్యల పాలన

**మణుగూరు పల్లె యాత్రలో కర్నే రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*

ప్రజా పాలన కాదు సమస్యల పాలన నడుస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు బాధలతో తల్లడిల్లుతున్నారని సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండలంలోని సమితి సింగారం,రాజీవ్‌గాంధీ నగర్, అశోక్‌నగర్ తదితర ప్రాంతాల్లో పల్లె యాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. సరైన రోడ్లు, వీధిలైట్లు వెలుగడం లేదని, మురికి కాలువలు కంపు వాసన కొడుతున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగాయని కనీసం నివారణకు చర్యలు లేవన్నారు. కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ప్రజలపై దాడులు చేసి కరుస్తున్నాయని అన్నారు. మిట్టపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప ధర్మ ప్రచార సభ నూతన కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా నూతన కార్యవర్గ కమిటీని మణుగూరు పంచముఖ వేద గాయత్రి ఆలయం అయ్యప్ప స్వామి పీటం నందు ఎన్నుకున్నట్లు గురువారం తెలిపారు. నూతన అధ్యక్షులుగా పోతురాజు వెంకటరావు, ఉపాధ్యక్షులుగా బూర్ల శ్రీనివాసరావు, కార్యదర్శిగా నల్లపాటి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా చందా మధు, ట్రెజరర్‌గా మాలోతు రమేష్, జిల్ల కమాండెంట్‌గా ఎస్ఎస్ రెడ్డితోపాటు ఈసీ సభ్యులుగా కె.కృష్ణ,జె.నాగవీరన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీని గురుస్వాములు, డిల్లీ రాందాస్, కారం కృష్ణ, డిల్లీ ఏడుకొండలు, చెరుకూరి కోటేశ్వరరావుల పర్యవేక్షణలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన కారు

**పలువురికి తీవ్రగాయాలు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



మణుగూరు మండలం కూనవరం గ్రామంలో గురువారం కారు ఆటోను ఢీకొట్టడంతో పలువురి తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని మణుగూరు ఏరియా ప్రభత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామానికి చెందిన బూర్గుల కృష్ణ అతివేగంగా కారును నడుపుతూ కూనరవరం గ్రామం వద్ద ఆటోను వెనకాల నుండి ఢీకొట్టి కారు ఆపకుండా వెళ్లిపోయాడు. ఆటోలో ప్రయాణిస్తున్న చిన్నారితోపాటు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన వారిని స్థానికులు మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గురువారం తహసీల్దార్ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోందె ముత్తరాజు, కర్రి రవికుమార్, జాడి సత్యనారాయణలను, పూల మాల, శాలువాతలతో ఘనంగా సన్మాంచారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, డీటి సోయం కృష్ణ, ఆర్‌ఐలు లీలావతి, శ్రీనివాసరావు, కె.నర్సింహారావు, తిరుపతిరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయనగర్‌లో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 25 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని విజయనగరం గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తొలుత వైద్య సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుష్పరాణి, రాంప్రసాద్, శైల, వినయ్, మనీషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యసమస్యలపై ఇంటింటా సర్వే నిర్వహించిన వైద్యసిబ్బంది

*అశ్వాపురం,జులై25,ప్రభాతవార్త.*



ఇటీవల ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు గోదావరి వరదలు రావడంతో జిల్లా మాత శిశు ఆరోగ్యశాఖ డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది గురువారం నెల్లిపాకబంజర రామచంద్రాపురం పంచాయతీలలో ఇంటింటికి వెళ్ళి ప్రజల ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.వాంతులు విరేచనాలు జ్వరం కడుపునొప్పి వంటి సమస్యలతో ఎవరైనా బాధపడుతున్నారా అనే కోణంలో సర్వే చేపట్టారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని నీరు నిల్వవుండకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వృక్షారోపన్ కార్యక్రమం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగని ప్రాంతంలో కేంద్ర బొగ్గుగని మంత్రిత్వ శాఖ వృక్షారోపన్-2024, రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమాన్ని ఏరియా జీఎం జాన్ ఆనందర్ ప్రారంభించారు. గురువారం ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీశాఖ ఎఫ్‌డిఓ వెంకన్న, డీఎస్పీ చంద్రభాను, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి పాల్గొని మొక్కలను నాటారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు గనుల ప్రాంతాల్లో పచ్చదనం పరిఢవిల్లేలా ప్రతి సంవత్సరం మొక్కలను నాటడంతో పాటుగా సంరక్షిస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు సింగరేణి వ్యాప్తంగా 7కోట్ల మొక్కలను నాటడంతో పాటు వారి పరిరక్షణకు కృషి చేస్తుందన్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటుగా సింగరేణి



ప్రాంతవాసులకు స్వచ్ఛమైన స్వేచ్ఛావాయువును అందించేందుకు ఓబీలపై మొక్కలను నాటుతూ పర్యావరణ పరిరక్షణలో కీలకభూమిక పోషిస్తుంద న్నారు. వృక్ష, జంతుజాల పునరుద్దరణలో బాగంగా సంస్థ ఆధ్వర్యంలో ఈ వృక్షారోపన్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల విద్యార్థులు, అధికారులు అతిథులతో కలిసి పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, పీవో బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవి.మోహన్‌రావు, పర్యావరణ అధికారి ధనుంజయ్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్‌అహ్మద్, ప్రాతినిధ్యసంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, అధికారులు కిషన్, అంజిరెడ్డి, శివ, సుధాకర్, సాయిస్వరూప్ పాల్గొన్నారు.

# ఇల్లెందులో ఘనంగా ఆషాఢబోనాల జాతర

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలో ఆషాఢ బోనాల జాతర అట్టహాసంగా జరిగింది. గురువారం పట్టణంలోని నిర్వాసిత కాలనీ శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో బోనాల వేడుకలో ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ పాల్గొని జాతర ఊరేగింపు ప్రారంభించారు. అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు భారీ సంఖ్యలో మహిళలు బోనమెత్తి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో సమర్పించారు. ప్రతి యేటా ఇల్లెందు పట్టణంలో ఎంతో వైభవోపేతంగా శివశక్తి దండు సారయ్య ఆధ్వర్యంలో ఆషాఢ, శ్రావణమాస బోనాల



వేడుకలు ఆధ్యాత్మికతను సంతరించుకుం టున్నాయి. నమ్మికొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారు అనుగ్రహిస్తారని కుటుంబాలలో సుఖసంతోషాలు భోగభాగ్యాలను కలిస్తారని శివశక్తి దండుసారయ్య, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కృష్ణా జిల్లా



పెనుగంచి పోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటసీతారామయ్య, చుంచు రమేష్, కాకానీ వెంకట రమణ, పెద్ది శ్రీనివాస్, జరాబన మురళి, ఏక్తాహౌజ్ మడత యూత్ తదితరులు పాల్గొన్నారు.

# దామరతోగు ఎన్‌కౌంటర్‌కు ప్రభుత్వమే బాధ్యతవహించాలి

గుండాల, ప్రభాతవార్త:
తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడపడుతున్నారని మావోయిస్టు కార్యదర్శి ఆజాద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 8నెలల్లో బూటకపు ఎన్‌కౌంటర్లు, చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న విప్లవకారులను హత్యలు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలోని గుండాల మండలం దామరతోగు అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం 6గంటలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మలుగు జిల్లా బుద్దారం గ్రామం నల్లమూరి అశోక్ అలియాస్ విజేందర్(34) అమరుడయ్యాడని పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బూటకపు ఎన్‌కౌంటర్‌లకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసించాలని పేర్కొన్నారు.

# సంక్షేమం, వ్యవసాయశాఖ కేటాయింపులు సంతృప్తికరం

కొత్తగూడెం, జూలై 25 - ప్రభాతవార్త:
రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయ రంగ కేటాయింపులు సంతృప్తికరంగా ఉన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. గురువారం శాసనసభలో ఆర్థికశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సాబీర్‌పాషా స్పందిస్తూ.. సంక్షేమానికి రూ.40 వేల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72.669 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే అయినా మారిన పరిస్థితుల్లో



మరిన్ని నిధులు కేటా యించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్షయం కారణంగా వ్యవసా య రంగం సంక్షోభంలో కూరుకున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సాగునీటి రంగానికి మరింతగా నిధులు పెంచాల్సి ఉందన్నారు. గత పదేళ్ల కాలంలో యావత్ తెలంగాణ నిధులలేన కాళేశ్వరానికి మళ్లించడంతో అనేక ప్రాజెక్టులు నిధులు లేక అసంపూర్తిగా ఉన్నాయని, ఈ ప్రభుత్వమైనా పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. గృహజ్యోతి, ఉచిత బస్సు, మహిళా శక్తి పథకాలకు నిధులు కేటాయిం చడం ఆహ్వానించదగిన పరిణామ మన్నారు. పోడు భూముల సమస్యపై బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం సరైంది కాదని, ఏజెన్సీ జిల్లాల్లో ఇది తీవ్రమైన సమస్య అని అన్నారు.

## నేటి నుంచి పాలిటెక్నిక్ స్పెషల్ రౌండ్ కౌన్సెలింగ్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 25 - ప్రభాతవార్త:
పాలిటెక్నిక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలీసెట్‌లో అర్హత పొంది ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇప్పటి వరకు కౌన్సిలింగ్‌లలో పాల్గొని ఇంకా అడ్మీషన్లు పొందని వారు, ఇప్పటి వరకు కౌన్సిలింగ్‌లలో పాల్గొని వారు చివరిగా స్పెషల్ రౌండ్ కౌన్సిలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీన ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్, 27వ తేదీన సర్టిఫికెట్ల పరిశీలన, 27,28 తేదీల్లో ఆప్షన్ల కేటాయింపు, 28వ తేదీన ఫ్రీజింగ్, 31వ తేదీన సీట్ల కేటాయింపు, ఆగస్టు1వ తేదీన ట్యూషన్ ఫీజు పే చేయాలని, 2వ తేదీన కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## అందుబాటులోకి నిర్వాసిత కాలనీ పార్కు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని నిర్వాసిత కాలనీలో ఏర్పాటు చేస్తున్న పార్కు త్వరలోనే అందుబాటులోకి రానుందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం నిర్మాణంలో ఉన్న పార్కును మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ నూతనంగా నిర్మితమవుతున్న పార్కులో పిల్లలకు ఆటవస్తువులతో పాటు పెద్దలకు ఆహ్లాదాన్ని పంచే వాతావరణం, ఆకుపచ్చని మొక్కలు, సెల్ఫీస్పాట్, వాటర్ ఫౌంటేన్‌లతో పాటు అనేక వస్తువులు అందుబాటులో ఉండనున్నాయని అన్నారు. నిర్వాసిత కాలనీలో అందుబాటులోకి రానున్న పార్కు ఇల్లెందు పట్టణానికే తలమానికంగా మారబోతుందన్నారు. పార్కు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. త్వరలోనే పార్కును జిల్లా మంత్రులు, ఇల్లెందు ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. వార్డు కౌన్సిలర్ కడకంచి పద్మ, మేనేజర్ అంకుశ్‌షావలి, డీఈ నవీన్, ఏఈ కుమారస్వామి, వర్క్‌ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు, పర్యావరణ ఇంజినీర్ అతహర్ పాల్గొన్నారు.

## కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



విద్యుత్తుషాక్‌కు గురైన కొత్తగూడెం మున్సిపల్ కార్మికుడు దుర్గాప్రసాద్‌కు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మిట్టపల్లి రాజేందర్, షేక్.యాకూబ్‌షావలి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్బీటీ కాలనీలో విద్యుత్తు పనులు చేస్తున్న సమయంలో విద్యుత్తు షాక్‌కు గురైన దుర్గాప్రసాద్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యం అందిస్తున్నారని కార్మికుడి పరిస్థితి విషమంగా ఉందన్నారు. కార్మికుడు దుర్గాప్రసాద్‌ను వెంటనే మెరుగైన చికిత్సకోసం ప్రయివేటు వైద్యశాలకు తరలించాలని డిమాండ్ చేశారు. పనిచేసే కార్మికులకు కనీసం రక్షణ పరికరాలు అందివ్వడం లేదని అందుబలో బాగంగానే కార్మికుడు విద్యుత్తు షాక్‌కు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కార్మికుల రక్షణను పట్టించుకోకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.

## బడ్జెట్‌లో యువతకు అన్యాయం

గుండాల, ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో యువతకు తీవ్ర అన్యాయం చేశారని పీడీఎస్‌యూ జిల్లా జాయింట్ సెక్రటరీ పూనెం మంగయ్య అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో యువతకు ఉపాధి కల్పించే అంశాలే లేవన్నారు. కేవలం బడాపెత్తందార్లకు, కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూరేలా బడ్జెట్ పద్దులు ఉన్నాయని దుయ్యబట్టారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ యువతకు భరోసా కల్పించే పరిశ్రమల ఊసేలేదని నిరుద్యోగ సమస్యపై నిర్దిష్ట ప్రణాళికలనే చూపలేదన్నారు. భాజపా ప్రభుత్వంను కాపాడుకునేందుకు పార్టీ పాలిత ప్రాంతాలకు అనుకూలంగా బడ్జెట్ ఉందని ఆరోపించారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## స్వంత ఖర్చుతో ఫ్యాన్‌లు, లైట్‌లు ఏర్పాటు చేసిన మెచ్చా

*దమ్మపేట, జూలై 25 ప్రభాతవార్త:*



మండల కేంద్రం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తనయొక్క స్వంత ఖర్చులతో గురువారం ఫ్యాన్‌లు, లైట్‌లు ఏర్పాటు చేశారు. కెటిఆర్ బర్తడే నేపధ్యంలో బుధవారం వైద్యశాలను సందర్శించిన ఆయన అంతా చీకటిగా ఉండటం గమనించిన ఆయన ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను సత్వర స్పందించి ఆయన స్వంత ఖర్చులతో రెండు ఫ్యాన్‌లు, 6 ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేయడంతో పాటు నాలుగు ఫ్యాన్‌లకు రిపేర్‌లు చేశారు.

## రాయల జీవితం విప్లవోద్యమానికే అంకితం

*అశ్వారావుపేట రూరల్, జూలై 25 ప్రభాతవార్త*

విప్లవ వారసత్వం కలిగిన కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ జీవితం విప్లవోద్యమానికే అంకితం చేశారని సిపిఐఎంఎల్



ప్రజా పంథా నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నందిపాడు గ్రామంలో కామ్రేడ్ రాయల సంతాప సభను కారం మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజులు మాట్లాడుతూ 50ఏళ్ళ పాటు విరామం లేకుండా విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేసిన రాయల మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మాస్‌లైన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన రాయల ఎన్నో కార్యక్రమాలు జరిపారని అన్నారు. ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడిస లక్ష్మణరావు, ధర్ముల శ్రీరాములు, గొంది లక్ష్మణరావు, కుంజ అర్జున్, పండ ముత్యాలు, కారం తులసి,రాజులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ రైతుల రుణాల మాఫీకి కృషి చేస్తా - డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు



*చంద్రుగొండ, జూలై 25 - ప్రభాతవార్త:*

మండలంలోని రైతుల వ్యవసాయ రుణాల మాఫీకి కృషి చేస్తానని డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన చంద్రుగొండలో డీసీసీబీ బ్యాంకును గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గుంపెన, గానుగపాడు గ్రామాల్లోని సొసైటీల చైర్మన్లు బోయినపల్లి సుధాకర్‌రావు, చెవుల చందర్‌రావులతో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ రైతులకు పట్టాదారు పాస్ పుసనతకాలు లేవని, అడంగల్ పహణీలపైనే రుణాలు పొందారని వివరించారు. దీంతో స్పందించిన ఆయన సమస్యను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలాకృషి చేస్తానని అన్నారు. అనంతరం వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, నాయకులు దారా వెంకటేశ్వరరావు, మేడా మోహన్‌రావు, బ్రాంచి మేనేజర్ ప్రసన్న, సొసైటీ సీఈవో లంకా నర్సింహారావులు పాల్గొన్నారు.

## 28న ఖమ్మంలో చంద్రశేఖర్ సంస్మరణ సభ



*దమ్మపేట, జూలై 25 ప్రభాతవార్త:*

ఈనెల 28న ఖమ్మంలో జరిగే రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. గురువారం దమ్మపేట పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అమర్లపూడి మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు రాష్ట్ర ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న ఆయన జూలై 16న అకాల మరణం చెందారని ఆయన విప్లవోద్యమానికి ఎంతో కృషిచేశారని అన్నారు. ఆయన మృతి చాలా బాధాకరమని ఆయనను స్మరించుకుంటూ ఈనెల 28న ఖమ్మంలో రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్సం ముత్యాలరావు, కీసరి వెంకటేష్, పండూరి వీరబాబు, అనిల్ కుమార్, నాగరాజు, గంధర నాగమణి, ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల పామాయిల్ తోటలను సందర్శించిన ఆయిల్‌ఫెడ్ అధికారులు



*దమ్మపేట, జూలై 25 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు గురువారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ నేపధ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు యొక్క పామాయిల్ తోటలను ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగం రాఘవరెడ్డి సందర్శించి సాగు విధానం,



యాజమాన్య పద్ధతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ జీఎం సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కర్మాగార మేనేజర్ కల్యాణ్, బాలకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, అధికారులు మరియు రైతులు కాసాని నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లాయర్‌లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, జూలై 25 ప్రభాతవార్త:*

బార్ అసోసియేషన్ సభ్యులకు గురువారం హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గురువారం దమ్మపేట కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి బి రామారావు చేతుల మీదుగా లాయర్‌లకు హెల్త్ కార్డులు అందజేశారు. ఈ కార్డు ద్వారా లాయర్ కుటుంబ సభ్యులకు రూ.2లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. కాగా హెల్త్ కార్డులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బార్ కౌన్సిల్ సెక్రటరీకి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు మారం సతీష్ కుమార్, గొంది మురళి మహన్, ఉడతనేని శ్రీనివాసరావు, లక్కినేని నరేంద్ర, ముప్పిడి శ్యామ్‌సుధాకర్, సంజయ్, భవాని ప్రసాద్, అరుణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు ఆరోగ్య భీమా కార్డుల జారీ



*దమ్మపేట రూరల్ ,జూలై 25 ప్రభాతవార్త :*

న్యాయవాద వృత్తిలో ఉండి బార్ అసోసియేషన్ లో సభ్యత్వం పొందిన న్యాయవాదులందరికీ తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య భీమా కార్డులను మంజూరు చేయడం పట్ల దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్‌కుమార్ బాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక పట్టణ పరిధిలో ఉన్న సివిల్ జడ్జి కం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి. బి. రామారావు చేతుల మీదుగా భీమా రక్షణ కార్డులను బార్ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయవాదుల కుటుంబ సభ్యులకు అందరికీ ఏదేని వైద్యశాలల్లో రెండు లక్షల రూపాయల వరకు భీమా సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. న్యాయవాదులను గుర్తించి ఈ ప్రభుత్వం కార్డులను మంజూరు చేయడం పట్ల బార్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కోర్టు పరిధిలో ఉన్న పలువురుకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొంది మురళీమోహన్, ఉడతనేని శ్రీనివాసరావు,లక్కినేని నరేంద్రబాబు,ముప్పాడి శ్యాం సుధాకర్,సంజయ్,భవాని ప్రసాద్,ఉదయ్, అరుణ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయరంగానికే అగ్రభాగం కేటాయింపు పట్ల హర్షం


*దమ్మపేట రూరల్ ,జూలై 25 ప్రభాతవార్త :*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆర్థిక శాఖ వ్యవహారాల శాఖామంత్రి , డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో అధిక మొత్తం కేటాయించి తన మార్క్ నిరూపించుకోవడం పట్ల మండల రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు రాష్ట్ర బడ్జెట్ లో వివిద శాఖలకు ఎంతమేరకు బడ్జెట్ అవసరమో , అంతకు మించి రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ రంగానికి పెద్దపీఠ వేశారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. వారిలో కాంగ్రెస్ మండల నాయకులు కోటగిరి సత్యంబాబు, రావు గంగాధరరావు, అశ్వారావుపేట యువజన రైతు నాయకులు కాకా రమేష్, పగడాల రాంబాబు, యరగొర్ల రాధాకృష్ణ, చామర్తి గోపిశాస్త్రి, అత్తులూరి వెంకటరామారావు ,కొయ్యల అచ్యుతరావు, తదితరులు ఉన్నారు.

## ఇది జనరంజక బడ్జెట్: కెవి

*దమ్మపేట,ఏజెన్సీ,జులై,24,ప్రభాతవార్త*

;గురువారం 2024 25 వార్షిక బడ్జెట్ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.ఈ బడ్జెట్ జనరంజకంగా ఉందని నియోజక వర్గ నాయకులు కె.వి.సత్యనారాయణ అన్నారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడుతుందిన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు కట్టుబడి ఉందని ప్రజలకు తప్పకుండా సంక్షేమ పతాకాలు అందిస్తుందని తెలిపారు.వ్యవసాయ,విద్య,వైద్య,సాగు రంగాలకు ఈ వార్షిక బడ్జెట్‌లో పెద్దపిట వేశారని దినిపై ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారన్నారు.



# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**కారేపలి, జూలై 25, ప్రభాతవార్త :**
వైరా శాసనసభ/్యలు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి డిజె సౌండ్‌తో మండల కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రజా అవసరాలను గుర్తించి సమస్యల రిష్కారంతో పాటు వివిధ అభివృద్ధి పనులను సమీక్షిస్తున్న తీరును ప్రశంసించి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నేతలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రొట్టెలు, పండ్లు కస్తూరిభా విద్యాలయంలో పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అన్నదానం భారీగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నేతలు ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీపీ బానోతు దేవులా నాయక్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీను నాయక్, కడియాల సుధాకర్, పెదపోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు బీముడు, మేదర వీరప్రతాప్ టోనీ, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, హీరాలాల్, నాగళ్ళ జగన్, ఎండి యాకుబ్, పోలగాని శ్రీను, ఎండి అనీఫ్, తాజుద్దీన్, వాంకుడోత్ గోపాల్‌నాయక్, మాజీ సింగరేణి సర్పంచ్ ఆదర్ల స్రవంతి, ఈసాల చాయాదేవి, కిలారి అప్పారావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు అంశాలలో మూడింటి వేలం పాటలు వాయిదా...

**కారేపల్లి, జూలై 25, ప్రభాతవార్త :**
దసరా సందర్భంగా కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించు జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్సులు పొందుటకు సంబంధించి గురువారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలను 3 అంశాలలో వేలం పాటలు వాయిదా పడగా మరో 3 అంశాలకు సంబంధించి నిర్వహించిన వేలం పాటలలో గత సంవత్సరం కంటే స్వల్పంగా ఆదాయం లభించింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ అమ్మవారి దసరా సందర్భంగా నిర్వహించే జాతరలో దుకాణాల ఏర్పాటు చేసుకునేందుకు ఆలయ ఆవరణలో గురువారం దేవాదాయ సిబ్బంది బహిరంగ వేలం నిర్వమించారు. దసరా సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో అక్టోబర్ 9వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 12రోజులు జరిగే జాతర మహోత్సవంలో వివిధ రకాల లైసెన్స్‌లు పొందుటకు ఆసక్తి గలవారు పాల్గొనాలని దేవాదాయ శాఖ ప్రకటన నేపథ్యంలో పలువురు ఉత్సాహవంతులు



బహిరంగ వేలంలో పాల్గొనేందుకు వచ్చారు. కాగా వేలంలో మిఠాయిలు అమ్ముకునే లైసెన్స్ హక్కులు రూ. 30వేలు, పుట్నాలు, పేలాలు అమ్ముకొనుటకు రూ. 41వేలు బహిరంగ వేలంలో పులువురు కైవసం చేసుకున్నారు. మిగిలిన కొబ్బరికాయలు , పూజా సామాగ్రి, లడ్డు, పులిహోర, కొబ్బరికాయలు పోగు చేసుకునే లైసెన్స్ హక్కుల కోసం ఎవ్వరు ముందుకు రాకపోవడంతో అధికారులు వాయిదా వేశారు. వీటికి సంబంధించిన వేలాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. వేలం నిర్వహణ సమయంలో దేవాదాయ శాఖ సిబ్బంది స్టేజి దిగి వేలంలో పాల్గొనే వారి దగ్గరికి వచ్చి మాట్లాడడంతో పలువురు ఆక్షేపణ వ్యక్తం చేశారు. దేవదాయ శాఖ ఆదాయం పైన పెట్టిన శ్రద్ధ వేలంలో దుకాణాలు దక్కించుకున్న వారికి సౌకర్యాలు కల్పించడంలో లేదని ఆగ్రహం వ్యక్తం ఏశారు. గతంలో అదిక మొత్తంలో మిఠాయి దుకాణాలు వేలంలో దక్కించుకున్నా గత సంవత్సరం ఐస్ క్రీమ్ వాహనాలు మిఠాయిల దుకాణాల ఎదుట ఉండడంతో తమ వ్యాపారానికి నష్టం జరిగిందని, ఈసారి అటువంటి తప్పిదాలు జరగకుండా ప్రత్యేక వసతి కేటాయించాలన్నారు. జాతర సమయంలో ఎదుర్కొన్న సమస్యలపై అనేకమార్లు ఫిర్యాదు చేసిన దేవదాయ శాఖ పట్టించుకోవడం లేదని వాపోయారు. కాగా వేలం ప్రక్రియ ముగిసిన అనంతరం గ్రామస్తులందరూ ఆలయానికి సంబందించిన భూమి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు ఏసి రక్షణ చర్యలు చేపట్టాలని దేవదాయ శాఖ సిబ్బందని కోరారు. దీనిపైప స్పందించిన ఈవో త్వరలోనే రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో సర్వే చేపట్టి బౌంబరీలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్సిపెక్టర్ ఆర్ సమత, కోట మైసమ్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కొండ, కింది వేణుగోపాలచార్యులు, సిబ్బంది, గణితి నారాయణ, మూడు మోహన్, పరస సాయి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దావఖానాకు ఫ్రిడ్జ్ వితరణ

**కారేపల్లి, జూలై 25,, ప్రభాతవార్త :**
కారేపల్లి మండలం విశ్వనాథపల్లి పల్లె దావాఖానాకు దాతలు గురువారం ఫ్రిడ్జ్ వితరణ చేశారు. విశ్వనాథపల్లికి చెందిన వడెడన వెంకయ్య, తులిశమ్మల జ్ఞాపకార్ధం వారి కుమారుడు, కూతుర్లు కలిసి రూ. 12వేల విలువైన ఫ్రిడ్జ్‌ను మండల వైద్యాధికారి డా।7 బి సురేష్‌కు అందజేశారు. పల్లె దావాఖానుకు ఫ్రిడ్జ్ లేక పోవటంతో మందుల నిల్వకు వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న దాతలు పల్లె దావఖానాకు ఫ్రిడ్జ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ... గ్రామస్తుల సాయంతో ప్రజలకు మరీంత వైద్య సేవలు అందించటానికి వీలు ఉంటుందన్నారు. విశ్వనాథపల్లి గ్రామస్తుల సహకారం, దాతృత్వం మరువలేనిదన్నారు. వడ్డె వెంకయ్య, తులిశమ్మల జ్ఞాపకార్ధం స్వచ్ఛంద కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో భద్రయ్య, వైద్యురాలు డా॥ మహేశ్వరి, ఏఎన్ఎం అంజలి, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షురాలు



దారావత్ మంగీలాల్, దాతలు వడ్డె చిన్న రామయ్య, వల్లభినేని ప్రభాకర్, దమ్మాలపాటి ప్రభాకర్, ముత్యాల వెంకటప్పారావు, నల్లమోతు వెంకటేశ్వర్లు, వడ్డె పద్మావతి, దమ్మాలపాటి సీతమ్మ, నల్లమోతు లక్ష్మీ, ముత్యాల రాజమ్మ, వల్లభినేని హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవిని సందర్శించిన తహాశీల్దార్

**కారేపల్లి, జూలై 25, ప్రభాతవార్త :**
సింగరేణి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహాశీల్దార్ సోనబోయిన సంపత్‌కుమార్ గురువారం సందర్శించారు. పాఠశాల పాత భవనం మరమ్మత్తులు జరుగుతున్న నేపథ్యంతో పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్ధాలను స్వయంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యం, ఇతర పంట పదార్ధాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు ఏసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. పాత పాఠశాల భవంతికి అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనుల గురించి తహాశీల్దార్‌కు ప్రత్యేక అధికారి ఝాన్సీ, సౌజన్యలు వివరించారు. నూతన భవనంలో నిర్వహిస్తున్న విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యల గురించి అడిగారు. దీంతో విద్యార్థులు డార్మెటరీ, తరగతి గదుల కిటికీలు పెద్దగా ఉండడంతో కోతులు దాడి చేస్తున్నాయని, వాటి నుంచి రక్షణ కోసం జాలీ డోర్లను ఏర్పాటు చేయించాలని కోరారు. ఇప్పటికే కోతుల దాడిలో పలువురు విద్యార్థులు గాయపడిన విషయాన్ని తహాశీల్దార్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. పాఠశాలలో స్కావెంజర్ అవసరం ఉన్నదని కేవలం ఒక్క స్కావెంజర్‌తో పూర్తి స్ధాయి పరిశుభ్రత జరగడం లేదని విద్యార్ధిని వాపోయారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహాశీల్దార్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్ధులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వంట పదార్ధాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అర్హులైన రైతులందరికి రుణమాఫీ



**కారేపల్లి, జూలై 25, ప్రభాతవార్త :**
మండలంలో అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల అద్యక్షుడు కడియాల సుధాకర్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ. లక్ష నుండి మొదలుకొని రూ. లక్షన్నర, ఆ తర్వాత ఆగస్టు 15లోపు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తుందన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దని, వ్యవసాయాధికారులకు, బ్యాంకు అధికారులకు తమ పాస్ పుస్తకాలు, వివరాలు చూపిస్తే వారి సమస్య వెంటనే పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా ప్రదాన కార్యదర్శి కిలారు అప్పారావు, మైనార్టీ నాయకుడు ఎండ యాకూబ్ అలీ, ఎండోమెంట్ మాజీ చైర్మన్ ఓం ప్రకాష్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల జగన్నాధం, ఈసాల వెంకటేశ్వర్లు, బద్యా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నోటు పుస్తకాలు అందజేత



**కారేపల్లి, జూలై 25, ప్రభాతవార్త :**
వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేని గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వద్ద గల అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు నోటు పుస్తకాలు బహుకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... విద్య పట్ల రాందాస్ నాయక్‌కు మక్కువ ఉందని , ఇలాంటి కార్యక్రమాలతో శుభాకాంక్షలు తెలపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేందర్, మనియర్, ఇమ్మడి తిరుపతిరావు, ఎండి యాకూబ్ అలీ, తాజుద్దీన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమానికి పెద్ద పీఠ వేసిన ప్రభుత్వం

### అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే డా.మట్టా

సత్తుపల్లి, జూలై 26, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ళ పరిపాలించిన గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేసిందని సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. శాసన సభలో గురువారం ఉప ముఖ్యమంత్రి , రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలు మెచ్చే విధంగా ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టారని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో డా. మట్టా రాఘమయి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ప్రజలు మెచ్చే విధంగా ప్రజా సంక్షేమానికి కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేనటువంటి రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 2 లక్షల రైతు రుణమాఫీని మాఫీ చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా నిలిపారని అన్నారు అదే విధంగా ఎన్నికల ముందు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలు గృహలక్ష్మీ, మహాలక్ష్మీ పథకాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌లో కోట్లాది రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని ఆమె అన్నారు. ఎ న్నికల ముందు కాంగ్రెస్ మాన్‌ఫెస్టో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రభుత్వ బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి అన్నారు. ఇది ప్రజలు మెచ్చే ప్రభుత్వం, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ రోజు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టడం అందరికీ ఆమోద యోగ్యంగా ఉందని ఆమె అన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించడం జరిగిందిని ఆమె అన్నారు.

## సత్తుపల్లి ఆర్ అండ్‌బి ఇఇగా తానేశ్వరరావు

సత్తుపల్లి, జూలై 26, (ప్రభాతవార్త):



సత్తుపల్లి డివిజన్ రోడ్లు, భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా జి.తానేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన హేమలత ఖమ్మం సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ఇ) పధోన్నతి పై ఆమె బదిలీ అయ్యారు. ఈ స్థానంలోకి మహబూబాబాద్ జిల్లా ఆర్‌అండ్‌బి ఇఇ గా విధులు నిర్వహిస్తున్న జి.తానేశ్వరరావును సత్తుపల్లి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తానేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

## సత్తుపల్లి పీఆర్ డివిజన్ ఈఈగా రామకోటి నాయక్



సత్తుపల్లి, జూలై 26, (ప్రభాతవార్త):

సత్తుపల్లి పంచాయతీరాజ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శ్రీరామ్ కోటి నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేసిన చంద్రమౌళి ఇటీవల పధవీ విరమణ పొందడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా సర్కిల్ ఆఫీస్‌లో ఈఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ నాయక్‌ను సత్తుపల్లి డివిజన్ పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పంచాయతీ రాజ్ డివిజన్ డిఈగా కొత్తగూడెం నుండి పధోన్నతిపై అనీల్ సత్తుపల్లికి బదిలీపై వచ్చారు. గురువారం ఈఈగా శ్రీరామ్ కోటి నాయక్, డీఈగా అనీల్‌లు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ను నూతనంగా బదిలీపై వచ్చిన పంచాయతీ రాజ్ ఈఈ శ్రీరామ్ కోటి నాయక్, డీఈ అనీల్‌లు మర్యాధపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. వారి వెంట పంచాయతీ రాజ్ ఏఈలు వెంకటేశ్వరరావు, సాయి కృష్ణలు ఉన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం...



పెనుబల్లి, జూలై 25, (ప్రభాతవార్త)

స్థానిక వియం.బంజర్ రింగ్ సెంటర్ నందు సిపిఎం, సిఐటియు,పెనుబల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్రాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక రైతాంగ పేద ప్రజానీకం వ్యతిరేకమైన బడ్జెట్ ప్రతులను సూచికగా దగ్ధం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు స్థానిక వియం. బంజర్ రింగ్ సెంటర్ నందు సిపిఎం, సిఐటియు పెనుబల్లి మండల కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ మంగళవారం నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఖమ్మం జిల్లాకు తీవ్రమైన నష్టం చేకూర్చిందని, తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యుల ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం తెలంగాణకి మొండి చేయి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు మిద్దే స్వామి, నిమ్మల వీరయ్య, మల్లెల్లి నరసింహారావు, బజ్జూరు మురళీకృష్ణ, చింత చంటాబ్బాయి, వత్సవాయి శ్రీనివాసరావు, దుర్గమ్మ, మరీదు వాసు, దర్గయ్య, బుర్రి సీతారాములు, బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు

పెనుబల్లి, జూలై 25, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని లంకాసాగర్ ప్రాథమిక హాస్పటల్‌ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. పిహెచ్‌సిలో డాక్టర్లు, సిబ్బందితో హాస్పటల్‌లోని ఇన్‌పేషెంట్స్ ఆరోగ్య వివరాలు, సిబ్బంది ఉద్యోగ డ్యూటీ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశీలించారు. హాస్పటల్‌లో ప్రజలను కలుసుకుని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం నుండి అర్హులు గల ప్రతి ఒక్కరికి రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది నిత్యం పేషెంట్లకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఆరోగ్యమైన వైద్యమందించాలని తెలిపారు.

## ముమ్మరంగా పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

కల్లూరు, జూలై 25, (ప్రభాతవార్త)

పిఆర్‌టియు కల్లూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయ సమస్యలు, ఉపాధ్యాయుల నుండి పిఆర్‌టియు 2024 సంవత్సర సంఘ సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కల్లూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్‌సాహెబ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్లు, బదిలీలు చేపట్టడం హర్షించదగిన పరిణామం అన్నారు. ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు నెలకొనియున్నాయని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులన్నింటిని భర్తీ చేయాలని, అప్పటి వరకు విద్యావలంటీర్‌లను నియమించాలని, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన ఎస్‌జిటి ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలని, పెండింగ్ డిఏలు నాలుగు ఉండటం శోచనీయం అన్నారు. పిఆర్‌సి అమలు కావాల్సి సంవత్సరం దాటిపోయినా పిఆర్‌సిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు పఠాన్ రహీం, జిల్లా ఉపాధ్యక్షులు బోబోలు శ్రీనివాసరావు, నామా కృష్ణమూర్తి, మండల బాధ్యులు పోట్రు మధుసూధనరావు, బీరవల్లి శ్రీనివాసరావు, గాంజనేయచారి, రామకోటేశ్వరరావు, సంఘ సీనియర్ నాయకులు యండి. మౌలాలి, నంద్యాల వెంకటేశ్వరరావు, వై. రమణయ్య, కృష్ణారావు, శ్రీనివాస నాయక్, సీతారత్నం, యం. అనూష తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడ మండలంలో ఆరోగ్య శిబిరాలు



తల్లాడ, జూలై 25, (ప్రభాతవార్త

తల్లాడ మండలంలోని తల్లాడ, కిష్టాపురం, మిట్టపల్లి, అన్నారుగూడెం, ముద్వా గూడూరు, మల్లవరం, కలకొడిమ గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో గురువారం ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండటం వలన దోమల యొక్క అభివృద్ధి పెరిగి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని కావున ఇంటి పరిసరాలలో నీటి నిల్వలేకుండా చూసుకోవాలని తెలిపారు. వేడిగా ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్, మహేష్, గోపి, నీష్మ, సూపర్‌వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, వసంతకుమారి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ కార్యదర్శిని సన్మానించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి




తల్లాడ, జూలై 25, (ప్రభాతవార్త

తల్లాడ మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన ఎస్‌యుఎంవి. కృష్ణారావును మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి బుకే అందజేసి సన్మానించారు. తల్లాడలో కొన్ని అపరిష్కృత సమస్యలున్నాయని వాటిపై దృష్టి సారించాలని కార్యదర్శిని కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల భాగస్వామ్యం ఉంటే ఏ కార్యక్రమమైనా విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటికే కొన్ని సమస్యలను గుర్తించడం జరిగిందని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి, దగ్గుల భద్రారెడ్డిలు కార్యదర్శికి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో దగ్గుల రాము, జర్నలిస్ట్ జి. నారాయణ, వేల్పాద్రి, శ్రీకాంత్, చాంద్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజలకు శ్రేయోదాయకంగా బడ్జెట్

కొత్తగూడెం అర్బన్, జూలై 25 - (ప్రభాతవార్త):



అన్ని వర్గాల ప్రజలకు శ్రేయోదాయకంగా బడ్జెట్ ఉందని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. పాత కొత్తగూడెంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర 2024 -2025 వార్షిక బడ్జెట్ చూస్తుంటే గత శతాబ్ది కాలం అట్టడుగునా పోయిన అభివృద్ధి కళ్లముందు సాక్షాత్కరిస్తుంది అన్నట్టుగా ఉంది. అన్ని వర్గాల ప్రజలకు శ్రేయోదాయకంగా ఉంది. విద్యా వైద్యం ఆరోగ్యంతో పాటు బీసీలకు ఎస్సీలకు, ఎస్టీలకు ఈ బడ్జెట్‌లో న్యాయం జరిగింది. పేదవాడు ఇంటికల నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. అని మరోమారు రుజువు చేసింది. ప్రజారంజకమైనటువంటి బడ్జెట్ ఇది అన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణి, పందాల సరిత, శ్రీలక్ష్మీ, సావిత్రి దారా, రాజేశ్వరి, సకునఉకబాయి, సంధ్యలత పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ కేవలం అంకెల గారడీనే..పసలేని బడ్జెట్

**-బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా**

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ ఆటగానే కన్పిస్తోందని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన తీవ్రంగా స్పందించారు. గురువారం నేలకొండపల్లి నందు విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏమాత్రం పస లేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్ధికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క అసెంబ్లీలో చదివిన తీరును చూస్తే ఆర్ధిక బడ్జెటో లేక అప్పుల పత్రమో ఏమాత్రం క్లారిటీ లేదన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు తగిన నిధుల ఊసే లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులకు ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందో లెక్కా పత్రం లేదాన్నారు. రైతు లకు రుణ మాఫీ చేసే దమ్ము రాష్ట్ర ప్రభుత్వంకు లేదని ఆయన చెప్పారు. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి రుణమాఫీ డిఫాల్టర్‌ల జాబితా నుండి తొలగిస్తారో లేదో స్పష్టత లేదన్నారు. రూ.లక్షన్నర కోట్లతో నిర్మిస్తామన్న మూసి రివర్ ఫ్రంట్‌కు బడ్జెట్‌లో పైసా లేదని ఆయన అన్నారు. రైతు భరోసా, రూ.500లు బోనస్, పంట నష్ట పరిహారం నిధులను ఈ ఏడాది చెల్లిస్తారో లేదో చెప్పలేదని ఆయన అన్నారు. మొత్తం మీద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత ్వం కాంగ్రేస్ మ్యానిఫెస్టోలో పెట్టినటువంటి ఆరు గ్యారెంటీలు, తెలంగాణ బడ్జెట్‌ను చూస్తే గాడిద గుడ్డే మిగిలిందని ఆయన వ్యగ్యంగా వ్యాఖ్యానించారు.

50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. సర్కార్ భూములను తక్కువ ధరకు అమ్మాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రంజాన్ వేడుకలకు రూ.33 కోట్లు కేటాయించిన ప్రభుత్వం హిందువుల పండుగలకు ఎందుకు నిధులు కేటాయించరని ఆయన ప్రశ్నించారు. 12వేల పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి 31 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసామని ప్రభుత్వం తప్పుడుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

## రైతు భీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలి...



*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల పరిధిలోని అర్హులైన రైతులు రైతు భీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి బుధవారం కోరారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన రైతుల నుండి రైతు భీమా ధరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఏవో తారాదేవి మాట్లాడుతూ... 28 జూన్ 2024నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసు బుక్ కలిగి, వయస్సు 18 నుంచి 59 ( 14/8/1965 నుండి 14/8/2006 మధ్య జన్మించిన వారై ఉండాలి)లోపు వయస్సు కలిగిన రైతులందరూ రైతు భీమా పథకం కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారికి ధరఖాస్తు అందజేయాలని కోరారు.గతంలో రైతు భీమా చేయించుకున్న రైతులు భీమాలో మార్పులు, చేర్పులు అనగా ఆదార్లో లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం ఈ నెల 30 చివరి తేదీ అన్నారు.రైతు భీమా పతకం కొరకు ధరఖాస్తు చేయుటకు వచ్చే నెల 5 చివరి తేదీ అన్నారు.రైతులు ఈ విషయాన్ని గమనించి కొత్తగా జూన్ 28/2024 నాటికి కామేపల్లి మండలంలో 256మంది కొత్తగా పట్టా పాస్ బుక్స్ వచ్చిన రైతులందరూ తమ వ్యవసాయ విస్తరణాధికారి కలిసి భీమా పథకం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ధరఖాస్తు పత్రంకు రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ఆధార్ కార్డులో 18సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా కొరకు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు బానోత్ శ్రీకన్య, బానోత్ మహేష్, బానోత్ జగదీశ్వర్, ఎస్‌కె ముస్ని, కిన్నెర ప్రతిభ, గుగులోతుఉష, జోగ్గూడెం పంచాయితీ సెక్రటరీ రమేష్, ఊట్కూరు గ్రామ సెక్రటరీ రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నాయకులు



*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*

గోవింద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ చింటూనాయక్, స్వాతిల ముద్దుల కుమారుడు పుట్టినరోజును చింటూ నాయక్ నివాసంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అడ్డగోడ ఐలయ్య, అజ్మీరా వీరన్నలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ హీరాలాల్, గుగులోత్ భీముడు, గౌసు, బాబు నాయక్, జానీ,భూక్యా లక్ష్మణ్, జర్పల రాజేష్, మోహన్, రావురాం, కిషోర్, కోటి, హరు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు వెంకటనారాయణరెడ్డి మృతి





*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పుల్లూరు బుగ్గవాగు ఆయకట్టు మాజీ చైర్మన్ గింజల వెంకటనారాయణరెడ్డి (75) బుధవారం మృతి చెందారు.నారాయణరెడ్డి అకాల మృతి పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, గ్రామ కాంగ్రెస్ కమిటీ, గ్రామస్తులు, రైతులు తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వెంకటనారాయణరెడ్డి మృతి తీరనిలోటని, సేవలు మరువలేనివని అన్నారు.వెంకటనారాయణరెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ నర్సింహానాయక్, పుచ్చకాయల అప్పారావు, సత్యం, ఎడ్లపల్లి శేషగిరిరావు, బి.లక్ష్మీనారాయణ, మాలోతు మున్నా నాయక్, సిరిపురపు రామారావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ, మాజీ ఎంపీపీ మాలోత్ సరారామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

*కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కే టీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, ఉపాధ్యక్షులు సామా మోహన్‌రెడ్డి, నునావత్ సూర్య, జాయ్‌లూసీ, అజ్మీర రాజు, అజ్మీర బన్సీ, కొనకంచి శంకర్‌రావు, జల్లి రాములు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, కన్నమాల రాంబాబు, మేదర శ్రీనివాస్, అజ్మీర కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, బియ్యని వినయ్, బొల్లెద్దుల రఘు, అజ్మీర శంకర్, ఆదూరి ప్రసాద్, రామకృష్ణశెట్టి, సంతోష్‌రావు, ఉదయ్, మంచాల వెంకన్న, కామ వెంకన్న, చిప్పలపల్లి పుల్లయ్య, షేక్ పాషా, పాపారావు, అజ్మీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మాస్‌లైన్ నేత రామదాసుకు మాతృవియోగం



*నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*

అనాసాగరం గ్రామంకు చెందిన సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి, ముదిగొండ సంయుక్త మండల కమిటి సభ్యుడు దామాల రామదాసు

మాతృవియోగంకు గురైనారు. దామాల రామదాసు తల్లిగారైన దామాల ముత్తమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ సమాచారం తెల్సిన వెంటనే సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సివై పుల్లయ్య, పాలేరు డివిజన్ కార్యదర్శి బండెల వెంకయ్య, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నేలకొండపల్లి మండల కార్యదర్శి చిర్రా బిక్షం, పార్టీ సీనియర్ నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు మృతురాలు దామాల ముత్తమ్మ భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు ముత్తమ్మ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*



ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం స్దానిక ఎంపిపి వజ్జ రమ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం స్దానిక విలేకరులతో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ ఈ సమావేశంకు జెడ్పీటిసి మెంబర్, ఎంపిటిసి సభ్యులు, ఇతర ఆహ్వానితులు తప్పక హాజరు కావాలని ఆయన చెప్పారు.

## లెనిన్ మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

*నేలకొండపల్లి, జూలై 25 ప్రభాతవార్త:*



సిపిఎం నాయకుడు చావా లెనిన్ మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు,. సిపిఎం పట్ల అంకితభావం, విశ్వాసం, నిబద్దత కల్గిన నాయకుడు లెనిన్ అన్నారు. గుండెపోటుతో మృతి చెందిన మూటాపురం గ్రామ సిపిఎం నాయకుడు లెనిన్ భౌతికకాయంకు గురువారం జరిగిన అంతిమయాత్ర, అంత్యక్రియల లో పాల్గొన్నారు. తొలుత మృతుడు భౌతికకాయం పై తమ్మినేని వీరభద్రం ఎర్రజండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యక్రమాలలో చావా లెనిన్ చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిషలు కృషి చేసారని కొనియాడారు. మృతుడు చావా లెనిన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్రనాయకులు బాగం హేమంత రావు, సిపిఎం జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, ఏలూరి రంగారావు, ఏలూరి రామారావు, గుగులోత్ వీరు, యలమద్ది వెంకటేశ్వర్లు, యలమద్ది లెనిన్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, మండల కాంగ్రేస్ నాయకులు గుడిమళ్ళ మధు

# రుణమాఫీ ఫలాలు రైతులందరికీ అందాలి

## రెన్యువల్స్ వెంటనే అమలు చేయాలి

### పలు కారణాలతో ఆగిపోయిన రుణమాఫీ సక్రమంగా జరిగేలా చూడాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు





ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:

ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికి వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం, వి.వెంకటాయపాలెంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యువల్ చేయాలని ,రుణమాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలన్నారు. పిఏసిఎస్ పూలింగ్ ఖాతాకు చేరిన మొత్తం సంబంధిత రైతు ఖాతాకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2018 సంవత్సరం కటాఫ్‌గా 2023 వరకు అవుట్‌స్టాండింగ్ లోన్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులతో ఇంటరాక్ట్ అవ్వాలని, ఎంతమందికి మొదటి విడతలో రుణమాఫీ అయ్యింది. ఎంత మంది డబ్బులు తీసుకున్నది, రాని వారికి కారణం వివరించి అవగాహన కల్పించాలన్నారు. మొదటి విడతగా లక్షరూపాయల వరకు రుణమాఫీ జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 57857మందికి మొదటి విడతలో రుణమాఫీ కాగా, ఇప్పటికి 51000 మందికి జమ అయినట్లు మిగతావారికి వివిధ కారణాల వల్ల జమకాలేదని, కారణాలు సరిచేసి, వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ తిరుపతిరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరి పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలి

### -ఆర్డీవో దామోదర్‌రావు

చర్ల, ప్రభాతవార్త :

గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలను పాటించి పునరావాస కేంద్రాలకు వెళ్ళాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు అన్నారు. గురువారం చర్ల మండలంలోని గోదావరి ముంపునకు గురయ్యే దండుపేట, కొత్తపల్లి కాలనీలలో ఆయన పర్యటించి గ్రామాలలోని ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గోదావరి వరదలు మూడవ ప్రమాద హెచ్చరికకు వచ్చే అవకాశం ఉన్నందున దండుపేట, కొత్తపల్లి గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉన్నందు. వరద బాధితుల కోసం రాళ్ళగూడెం, ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్లలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు ఆ గ్రామ ప్రజలు వెళ్ళిపోయి తలదాచుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పునరావాస కేంద్రంలో ఉండే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అలాగే వైద్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన అన్నారు. పునరావాస కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, పునరావాస కేంద్రాలకు వచ్చే ప్రజలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. ముంపు ప్రాంతానికి సంబంధించిన ప్రజలు అధికారులకు సహకరించి తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల ఎంపీడీవో ఈదయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో పాడేరు జిల్లా జాయింట్ కలెక్టర్ డీ.ఆర్.అభిషేక్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డీ.ఆర్. అభిషేక్ గౌడ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాద పూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూ ప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలి

### -ఐటిడి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అదికారిణి మణెమ్మ



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మంచి పౌష్టికరమైన ఆహారం మెనూ ప్రకారం వంట చేసి వడ్డించే విధంగా సంబంధిత కుక్, కామాటీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. గురువారం గిరిజన భవనంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం నుంచి మధ్యాహ్నం, రాత్రి మంచి భోజనం అందించడానికి గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరి శరత్ ఆదేశానుసారం, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ప్రత్యేక సూచనల మేరకు కుక్, కామాటీలకు వంట తయారీపై, పరిసరాల పరిశుభ్రత, వంట పాత్రల శుభ్రతపై ఒక రోజు శిక్షణ అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. ప్రతి రోజు వంట గదిని శుభ్రం చేసుకోవాలని, అలాగే వంట పాత్రలను ఏ రోజుకారోజు శుభ్రం చేసుకుని వంట చేసేటప్పుడు వ్యక్తిగత శుభ్రత పాటించి బియ్యం, కూరగాయలు శుభ్రంగా కడిగి వంట చేసి పిల్లలకు సమయానుకూలంగా వడ్డించాలని అన్నారు. ఉదయం చేసిన ఆహారం మరలా మధ్యాహ్నం, సాయంత్రం గాని పిల్లలకు వడ్డించకూడదని, ఎప్పటికప్పుడు తాజాగా వంట చేసి పెట్టాలని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు, సబ్జెక్టు టీచర్లు, వార్డెన్‌లు తప్పనిసరిగా కుక్, కామాటీలు చేస్తున్న వంటను తప్పనిసరిగా పరిశీలించాలని ఏ మాత్రం అనుమానం వచ్చిన ఆ వంటను పిల్లలకు పెట్టకూడదని, అలాగే ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం వంటల తయారీ, పరిసరాల పరిశుభ్రత గురించి హాస్టల్ వార్డెన్‌లు, వైద్యశాఖ సిబ్బంది కుక్, కామాటిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎడిఎంహెచ్‌వో రాజ్‌కుమార్, ఏటిడీవోలు అశోక్, చంద్రమోహన్, రాధా, హెచ్ఎంలు నరసింహారావు, అరుణకుమారి, సుభద్ర నరేందర్, వార్డెన్లు లక్ష్మీ, అనిత, వెంకట్, కరణ్, సర్వేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

### -పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### -భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గోదావరి వరదలు పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఆ గ్రామాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు అధికారులను ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాలైన సున్నంబట్టి, కాశీనగరం, దుమ్ముగూడెం, పర్ణశాల తదితర గ్రామాలను గురువారం ఆయన సందర్శించి వరద పరిస్థితిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా పర్ణశాలలోని ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో మాట్లాడారు. వరదల పట్ల ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఎప్పటికప్పుడు వరదలను దృష్టిలో పెట్టుకుని ప్రజలను కాపాడటంలో ముందస్తు చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించారు. అలాగే ప్రస్తుతం గోదావరి భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తుందని, మూడవ ప్రమాద హెచ్చరికకు దగ్గరలో ఉందని, దుమ్ముగూడెం మండలంలోని వరదల ముంపుకు గురయ్యే సున్నంబట్టి కాశీనగరం గ్రామాల ప్రజలను మంగువాయిబాడువాలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్ర వద్ద వైద్య సౌకర్యాలు, మౌళిక సౌకర్యాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. మంగువాయిబాడువా పునరావాస కేంద్రమైన గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా వరద బాధితులకు పునరావాస కేంద్రంలో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. వరద ప్రాంతంలో ఉన్న గర్భిణీ స్త్రీలను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కాశీనగరం, సున్నంబట్టి గ్రామాల ప్రజలతో ఆర్డీవో మాట్లాడారు. దుమ్ముగూడెం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో బస చేసిన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో ఆర్డీవో మాట్లాడారు. ఎటువంటి విపత్తు అయినా ఎదుర్కొనేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్ బృందం కమాండర్ భూపతిరావు, ఎంపీడీవో ముత్యాలరావు, ఇంచార్జ్ తహసిల్దార్ మణిధర్, ఆర్ఐ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దామరతోగు ఎన్‌కౌంటర్‌కు రాష్ట్ర సీఎం, ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలి

### -మావోయిస్టు నేత ఆజాద్

చర్ల, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాల మండలం దామరతోగు అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ములుగు జిల్లా బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ (34) అమరుడయ్యాడని, ఈ ఎన్‌కౌంటర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలే బాధ్యత వహించాలని భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ గురువారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఎన్‌కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో వెంటనే ఎన్‌కౌంటర్‌లను ఆపివేయాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలో బూటకపు ఎన్‌కౌంటర్‌లు, ఎన్‌కౌంటర్లు చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న విప్లవకారులను హత్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తున్నామని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసించండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.



# నడి ఇంట్లో గంజాయి మొక్కలు

### చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

చింతకాని, జూలై 25, ప్రభాతవార్త :

నడి ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతూ గంజాయిని సైతం సరఫరా చేస్తూ యువత మొత్తాన్ని గంజాయి మత్తులో దింపుతున్న ఓ ప్రబుద్ధుడు వ్యవహారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు... మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కందిమల్ల వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు కందిమల్ల శ్రీహరి ఇద్దరూ తన నడి ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతున్నారని వారు తెలిపారు. అలా గంజాయి మొక్కలను పెంచడమే కాకుండా గంజాయిని కూడా యువకులకు సరఫరా చేస్తూ గంజాయి వ్యాపారం చేస్తున్నాడని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి గంజాయి వ్యాపారం చేస్తున్నాడని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి గంజాయి మొక్కను ఇంట్లోనే పెంచుతూ గంజాయి సరఫరా చేస్తున్నట్లు కందిమల్ల వెంకటేశ్వర్లుపై ఆరోపణలు ఉండటంతో నిఘా పెట్టిన పోలీస్ యంత్రాంగం ఎట్టకేలకు పక్కా



సమాచారంతో గురువారం గంజాయి నింధితులను చాకచక్యంగా పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఇటి విషయంపై ఎస్సై షేక్ నాగుల్‌మీరా నింధితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టేకులతండా పాఠశాలను తనిఖీ చేసిన ఎటీడీవో

కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను వైరా ఏటీడీవో జహిరుద్దీన్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల్లో ఇంగ్లీష్, తెలుగు, గణితం సామర్థ్యాలను పరీక్షించారు.సరైన సమాధానాలు చెప్పడంతో బాగా చదువుతున్నారని విద్యార్థులను అభినంధించారు.పిల్లలు 100శాతం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాజేశ్వరి,సపవట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన మత్స్య శాఖాధికారికి ఘన సత్కారం



కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

జిల్లా మత్స్య శాఖాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజనర్సయ్యకు ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా మత్స్య శాఖ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, కొమ్మినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ తురక బిక్షం, సభ్యులు బానోతు లక్ష్మ, లావుడ్యా రాములు లు గురువారం పుష్పగచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## కృష్ణమూర్తిని పరామర్శించిన ఫత్తే మహమ్మద్

కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు జక్కంపూడి కృష్ణమూర్తిని జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్ గురువారం పరామర్శించారు.వైద్యశాలకు వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబడిపూడి సత్యనారాయణ, రాయల ఉపేందర్‌రావు, యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ చింటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి...

కామేపల్లి, జూలై 25 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్టీయు ఎల్లప్పుడూ ముందే ఉంటుందని కామేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడిశ్రీనివాసరావు, పి.రాములు లు గురువారం అన్నారు.ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలలో నూతనంగా మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు సభ్యత్వం ఇచ్చి సభ్యులుగా చేర్చుకొనటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుత్త శ్రీనివాసరావు, టి.వెంకన్న, డి.రాంబాబు, సాంబశివరెడ్డి, రామయ్య, బాలాజీ, డి.ఇందిరా, రేవతి, లలిత తదితరులు పాల్గొన్నారు.

## రాందాస్‌నాయక్‌పుట్టినరోజున రక్తదాన శిబిరం. దేవాలయాల్లో పూజలు

వైరా,జులై25,ప్రభాతవార్త:

శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌పుట్టినరోజు సందర్భంగా శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవస్థానం నందు రాందాస్‌నాయక్ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వైరా నియోజకవర్గ ప్రజలకు నిరంతర సేవ చేసే భాగ్యం కలగాలని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశామని కాంగ్రేస్ శ్రేణులు తెలిపారు. యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానంచేసిన వారిలో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, పొదిల హరినాథ్, దార్న రాజశేఖర్, తుళ్లూరు శరత్, ఏదునూరు శ్రీను, తోటకూర వీరబాబు, బత్తుల శ్రీను, మోషా, నరేష్, సురేష్, అమర్లపూడి అఖిల్, అజ్మీరా బాబు, ప్రశాంత్ తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి సీతారాములు, వైరా పురపా చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, పాలేటి నర్సింహారావు, పమ్మి అశోక్,, బోళ్ళ గంగారావు, నంబూరు కనకదుర్గ, చప్పిడి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలరావు, యూత్ కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగు సబ్సిడీ రైతుల బ్యాంకు ఎకౌంట్స్‌కి జమ చేయాలి

కొణిజర్ల,జులై25,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం పామాయిల్ సాగు రైతులకు ఇచ్చే సబ్సిడీ డబ్బులను ఆయా రైతులు బ్యాంకులు అకౌంట్స్‌కి జమ చేయాలని గురువారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ డబ్బులు విడుదల చేసిన రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయకుండా ఉండటం సహేతుకం కాదు అన్నారు. కొణిజర్ల, ఖమ్మం అర్బన్, ఏన్కూరు మండలాల్లో పామాయిల్ తోటలు ఉద్యానశాఖ అధికారులు పరిశీలించి తగు సూచనలు చేయాలని, కొందరు రైతులు తాము సాగు చేసిన తోటలు కాపుకి రావడం లేదు అని భయాందోళన చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పు చలపతిరావు, గోపవరం సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య, ఎస్.నవీన్‌రెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, మందడపు రవీంద్ర, వేములపల్లి సుధీర్, నల్లమోతు శ్రీనివాసరావు, శ్రీధర్ పాల్గొన్నారు.

## నిబద్ధత గల ప్రజా కమ్యూనిస్టునాయకుడు లక్ష్మీనారాయణ

కొణిజర్ల,జులై25,ప్రభాతవార్త:

అమ్మపాలెం గ్రామానికి చెందిన మండల సిపిఐ సీనియర్ నాయకులు గునగంటి వెంకటలక్ష్మీనారాయణ ఇటీవలే మరణించిన సంగతి విధితమే. గురువారం అతని దశదిన కర్మ, సంస్మరణ సభ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. సిపిఐ జాతీయ సమతి సభ్యులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు బాగం హేమంతరావు, వివిధ పార్టీ ప్రముఖులు హాజరై లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హేమంతరావు మాట్లాడుతూ జివి.లక్ష్మీనారాయణ కమ్యూనిస్టు పార్టీలో క్రమశిక్షణ నిబద్ధత గల నాయకుడిగా ఉంటూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ముందువరుసలో ఉంటాడని, చిన్న వయసులో గ్రామ పార్టీ కార్యదర్శిగా, ఎంపిటిసిగా, సొసైటీ డైరెక్టర్‌గా,గ్రామానికి మండలానికి ఎనలేని సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మణిగ కోటేశ్వరరావు, పోతినేని సుదర్శన్, పోటు ప్రసాద్, భద్రాద్రి షేక్ షాబీర్‌పాషా, అన్నారపు కనకయ్య, జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రబాబు, దొండపాటి రమేష్, భూక్యా వీరభద్రం, తాళ్ళపల్లి కృష్ణ, సింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాజనేయులు, బానోతు భరత్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, యామాల గోపాలరావు, వెంపటి పరశురాములు, పివి.రావు, వేములకొండ రమేష్, పాల్గొన్నారు.

## అభ్యుదయ బాలికల పాఠశాల సోషల్ టీచర్‌పై చర్యలు తీసుకోవాలి

పాల్వంచ టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని అభ్యుదయ బాలికల ఉన్నత పాఠశాలలో సోషల్ సబ్జెక్టు బధిస్తున్న టీచర్ లావణ్యపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సదరు టీచర్ బాలికలపై అసభ్యకరమైన పదజాలాన్ని వాడుతూ విద్యార్థులతో మాట్లాడుతూ సబ్జెక్టు అర్థం కావడం లేదని చెప్పినా మీరు స్లమ్ ఏరియా పిల్లలు, మీరేమన్న కోటీశ్వరుల పిల్లలతో చులకన చేస్తూ మాట్లాడటం సరికాదని, నా ఇష్టం వచ్చినట్లు పాఠ్యాలు చెప్తాను వింటే వినండి లేకపోతే లేదన్న పద్ధతిలో మాట్లాడుతున్న టీచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంఈవో శ్రీరాంమూర్తిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో గుండాల సుజన్ రాజ్, కమల్, కల్యాణ్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కాంట్రాక్టు కార్మికుడికి గాయాలు

కొత్తగూడెం టౌన్, జూలై 25 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న దుర్గాప్రసాద్‌కు గురువారం విద్యుదాఘాతంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. 12వ వార్డు పరిధిలోని సీఆర్‌పీ క్యాంపులో వీది దీపాలను మరమ్మతులు చేస్తుండగా సదరు ఎలక్ట్రీషియన్ దుర్గాప్రసాద్ షాక్‌కు గురయ్యాడు. దీంతో హుటాహుటిన మున్సిపల్ సిబ్బంది కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్‌లు దుర్గాప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు బుక్స్ పంపిణీ

వైరా,జులై25,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వరనయంలో బ్రాహ్మణపల్లిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ చార్టర్ మెంబర్ కీర్తిశేషులు పుతుంబాక కృష్ణమూర్తి సతీమణి లయన్ పుతుంబాక ఇంద్రాణి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బుక్స్, పెన్సిల్స్, ఎరేజర్స్ అందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు , సెక్రటరీ అబ్బూరి రమేష్, ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, పిఆర్‌వో ఏపూరి రాజారావు, కట్ల సురేష్, తాటికొండ రాము, గజ్జల కృష్ణమూర్తి, వై.బుచ్చిరామారావు, పులి కృష్ణార్జున్‌రావు, పిచ్చిరెడినడ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.రిజ్వాన్, టీచర్ వై.సత్యావతి, ఏపిఎస్ చైర్మన్ పి.జయశ్రీ, పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

వైరా,జులై25,ప్రభాతవార్త:

ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పుట్టినరోజు సందర్భంగా టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, పొదిల హరినాథ్, కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు, బోళ్ళ గంగారావు, రెండో వార్డు కౌన్సిలర్ బత్తుల గీత, పాలేటి నర్సింహారావు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, వెంపటి రంగారావు, బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వర్లు, పానెం భాస్కర్, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ, షేక్ మోన్, మరికంటి శివ, బిచ్చా, జాని, వాడపల్లి రామారావు, యామాల భాస్కర్, తెలగారపు సురేష్, బండ్ల కృష్ణ తదితరులుపాల్గొన్నారు.

## చోరీకి పాల్పడ్డ దొంగలు

వైరా,జులై25,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ మూడో వార్డు సంత బజార్‌లో రంగా సత్యనారాయణ నివాసంలో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. రంగా సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి హైదరాబాద్ కుమార్తె ఇంటికి వెళ్లడంతో గత అర్ధరాత్రి సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో బీరువా తాళాలు పగులగొట్టి బీరువాలోఉన్న సుమారురూ.20లక్షలు విలువైన 20 కేజీల వెండి సామాగ్రిని వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. వైరాకు చేరుకున్న సత్యనారాయణ వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.